
# పరాశరేశ్వరాలయము

## యోగిమల్లవరము



ఆర్. జానకి
ఆర్. శ్రీధర్

# పరాశరేశ్వరాలయము

## యోగిమల్లవరము

ఆర్. జానకి
ఆర్. శ్రీధర

సాయి హారిక పబ్లికేషన్స్
చిత్తూరు


పరాశరేశ్వరాలయము
యోగిమల్లవరము

ఆర్. జానకి
ఆర్. శ్రీధర్
6-9-69w,
రామచరణ్‌దాస్ కాలని,
కె. టి. రోడ్డు, తిరుపతి.

ప్రథమ ముద్రణ , నవంబర్ 1992; ప్రతులు 1000
హక్కులు : రచయితవి
మూల్యం : **15/-**

ప్రతులకు
ఆర్. సాయి హారిక,
C/o. ఆర్. శ్రీధర్,
6-9-69w,
రామచరణ్‌దాస్ కాలని,
కె. టి. రోడ్డు, తిరుపతి.

ముద్రింపబడిన స్థలము :
ఓంశ్రీ ప్రింటర్స్, పీలేరు.
చిత్తూరు జిల్లా.



This Book is Published with The
Financial Assistance of TIRUMALA-TIRUPATI
Devasthanams Under The Scheme
Aid To Religious Books



సమర్పణ

పద్మావతి శ్రీనివాసుల పాదపద్మములకు

# ముందుమాట

తిరుపతి ప్రాంతము నందుఉన్నటు వంటి ఆలయాల చరిత్రలో ప్రముఖ స్థానాన్ని, చారిత్రక ఇతివృత్తాన్ని కలిగినటువంటి తిరుచానూరుకు సమీపములో ఉన్న యోగి మల్లవరములోని పరాశరేశ్వరాలయమును గూర్చి ఈ గ్రంథములో వ్రాయబడినది.

పుస్తక రచనకు మమ్ము ప్రోత్సహించినవారు మా గురువులు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని భారతీయ సంస్కృతి శాఖకు చెందిన డా॥ కిరణ్ క్రాంత్ చౌదరి గారు పుస్తక రచనకు చక్కని సలహాలనిచ్చినవారు ప్రొఫెసర్. ఇవలంక శ్రీరామచంద్రమూర్తిగారు... ...

మా ఈ గ్రంధ అనువాదమునకు తోడ్పడినటువంటి వారు డా॥ ముట్నూరు. సంగమేశం గారు.... ...

ఈ పుస్తకాన్ని ముద్రించటానికి ఆర్థికసహాయాన్ని అందించిన తిరుమల–తిరుపతి దేవస్థానం వారు .. ....

పుస్తకాన్ని సకాలంలో ముద్రించి ఇచ్చిన ఓంశ్రీ ప్రింటర్స్ అధినేత, పీలేరు మరియు రాజారెడ్డి, రమేశ్, గంగాధర్, సుప్రియరెడ్డి, సుచిత్ర మరియు యమున తదితరులు... ....

మా శ్రేయస్సుకోరి సహకరించిన శ్రీ రామచంద్రారెడ్డి, శ్రీ సుబ్రమణ్యం నాయుడు, శ్రీ జయచంద్రారెడ్డి, శ్రీ కిశోర్, ఉమాపతి, బాల్య, మధు, కుమారస్వామి మరియు కుమారి లక్ష్మి తదితరులు ... ..

వీరందరికి మా కృతజ్ఞతాంజలులు

ఆర్. జానకి
ఆర్ శీ.దగ్

# విషయసూచిక


| | | | పేజీ నెంబరు |
|---|---|---|---|
| అధ్యాయము I | – | ఉపోద్ఘాతము | 1 నుండి 4 |
| అధ్యాయము II | – | చారిత్రక ప్రస్తావము | 5 నుండి 19 |
| అధ్యాయము III | – | వాస్తుశిల్ప నిర్మాణ విశేషములు | 20 నుండి 25 |
| అధ్యాయము IV | – | మూర్తిశిల్పము | 26 నుండి 35 |
| | | ఉపసంహారము | 36 నుండి 38 |
| అనుబంధము ; | | శాసనముల తిథివారి పట్టిక | 39 నుండి 41 |

| | |
|---|---|
| ఆలయపు ప్లాను వివరణ ... | 41_42 మధ్య |
| ఉపయుక్త గ్రంథ సూచిక ... | 42నుండి44 |
| ఆలయపు ప్లాను ... | 46 |
| చిత్రపటముల ఫోటోలు ... | 48_50 |

# ఉపోద్ఘాతము

తిరుపతి ప్రాంతపు దేవాలయాల చరిత్రలో తిరుచానూరు వద్దనున్న యోగి మల్లవరములో వెలసిన పరాశరేశ్వరాలయము ప్రముఖ స్థానము నలంకరించుచున్నది. ఈ ఆలయపు నిర్మాణ శిల్ప వాస్తు విధానములను, ఇచ్చట లభించు ప్రాచీన శిలాశాసనాదికమును, దీనికొకప్పుడు చోళరాజుల ప్రాపకము బహుళముగా నుండినట్లు తెలుపుచున్నవి. దేవాలయమును గూర్చి విపులముగా వర్ణించుటకు ముందు, యోగిమల్లవరమును గురించియును, దానికాపేరు వచ్చుటలోగల జనశ్రుత్యాదికమును, గురించియు సంక్షేపముగా తెలియజేయుట ముఖ్యము.

యోగిమల్లవరము, చిత్తూరు జిల్లాలో, తిరుపతికి ఆగ్నేయదిశగా మూడు కిలోమీటర్ల దూరములో గల తిరుచానూరు* వద్ద దానినానుకొని వెలసిన చిన్న కుగ్రామము. "తిరుచానూరు" అని ప్రస్తుతము పిలువబడుచున్న యూరొకప్పుడు "తిరుచ్చాకినూర్" అనిపిల్వబడెడిది. ఆపేరు నేటికిని "యోగమల్లవరము" లేదా జోగుల మల్లవరము అని పిలువబడుచున్న తత్సంబంధి సమీప గ్రామనామములో కొంతవరకు నిల్చి నివసించుచున్నది. యోగిమల్లవరము అని పిలువబడుటకు ముందు దీనిని "తిరువరాశరేశ్వరం" అని వ్యవహరించెడివారు.

తిరుచ్చాకి నూరు అనునది కొన్ని ప్రాచీన శాసనములలో "తిరుచ్చుగనూరు" అని పేర్కొనబడినది. స్థలపురాణముల ననుసరించి శ్రీ శుకమహర్షి ఇచ్చటగల పద్మసరోవరపు టొడ్డున తపస్సు చేసినట్లు తెలియును. ఆలయములో శ్రీ శుకమహర్షి

---

*తిరుపతి శ్రీవేంకటేశ్వరుని దేవి అయిన శ్రీ పద్మావతిదేవి ఆలయము ఇచ్చట వెలయుటచే ఈ ప్రాంతమున "తిరుచానూరు" ప్రసిద్ధమైన యాత్రాస్థలముగా వృద్ధిపొందుచున్నది,

శిలావిగ్రహము కూడా కనిపించును. పరాశరుడు శ్రీ శుకుని పితామహుండగుట జగద్విదితము. ఆయీ కారణములచే ఈ గ్రామము 'తిరుచ్చుగనూర్" అను పేరున వెలసి కాలాంతరమున ప్రజల వ్యవహారములలో తిరుచానూరుగా మారినది. యోగ సాంప్రదాయమునకు చెందిన వారొకొకనాడు నిలయమైనందున దీనినామకొని వెలసిన గ్రామము "యోగిమల్లవరము", "జోగులమల్లవరము" అను పేర్లతో పిలువబడుచున్నది.

స్థలపురాణము ననుసరించి ఈ గ్రామములో ఒకదానికి పరాశరమునితోడను, వేరొకదానికి అతని మనుమడైన శుకయోగితోను సంబంధముండినట్లు తెలియును. ఈ పరాశర సంబంధము వలననే ఇచ్చటి శివాలయమునకు "తిరుపరాశరేశ్వర" మను పేరు వచ్చినట్లు సంప్రదాయ సిద్ధమైన జనశ్రుతి. గర్భాలయములో శివుడు లింగ మూర్తిగా ప్రతిష్ఠింపబడెను. లింగమున కధోభాగమున పీఠముపైన తపో ముద్రలో నున్న యోగి విగ్రహము చెక్కబడినది. ఇదే యోగి విగ్రహం మూలమున ఈ గ్రామమునకు "యోగిమల్లవర" మను పేరు వచ్చినదని కూడా చెప్పుదురు. ఈ యోగి తపోనిష్ఠుడైన అర్జునుడనియు. పాశుపతమిచ్చి అనుగ్రహించుటకు పూర్వమతనిని పరీక్షింపనెంచి మల్లరూపమున వచ్చిన శివుడే ప్రస్తుతపు లింగరూపుడనియు. ఇట్లే భగవద్భక్తులిద్దరికి సంబంధించిన స్థలమగుటచేత దీనికి "యోగిమల్లవర"మని పేరు వచ్చినదనియు చెప్పుదురు.

ఈ గ్రామములోను, పరిసరప్రాంతములలోను నివసించుచున్న నేతపనివారి కుటుంబములెన్నియో గోరఖ్ యోగమతమునకు చెందిన శైవకుటుంబములు. వీరిని యోగులు జోగులు, అనికూడా పేర్కొందురు. వీరి మూలమున కూడా దీనికి జోగుల మల్లవరము అను పేరుకూడా వచ్చియుండవచ్చును. యోగసాధనలో వీరులైన సిద్ధులు మల్లులుగా ప్రసిద్ధిబడసెడివారు.

పరాశరేశ్వరాలయము స్వర్ణముఖీ తీరమున నిర్మింపబడినది. ప్రస్తుతము ఇది జీర్ణావస్థలో నుండి పునర్నిర్మాణావశ్యకతను సూచించుచున్నది. ప్రధానాలయము, అంతరాళము, ముఖమంటపము, దేవి మందిరము గట్టిగానున్నవి, కాని మిగిలిన నిర్మాణ—

ములో రెండవ ప్రాకారంలో నంది మండపము తప్ప తక్కిన భాగములు నేటికిని సరియైన రూపములేదు. ఆలయములో మొత్తము పదకొండు శాసనములున్నవి. వీనిలో సర్వాధిక ప్రాచీనమైన శాసనము చోళచక్రవర్తి, రాజ రాజ ప్రథముని 23వ రాజ్య వర్షమునకు (క్రీ. శ. 1008—09) చెందినది. అన్నింటికన్నా ఆఖరున వెలసిన శాసనము రాజ రాజ తృతీయుని 14వ రాజ్యవర్షమునకు చెందినది. కాగా వీటిని బట్టి ఈ ఆలయము క్రీ. శ. 11వ శతాబ్ద ప్రారంభమున నిర్మింపబడినట్లు ఊహించవచ్చును

ఇంతవరకు ఈ పరాశరేశ్వరాలయమును గురించి సంపూర్ణముగా అధ్యయనము చేయుటకు తగిన ప్రయత్నము లేదియు జరుగలేదు. చారిత్రకులైన శ్రీ రామారావు వంటివారును (Select Andhra Temples, Hyderabad; Tirumala, Tirupati and Thiruchanur, Tirupati 1982: శ్రీ టి. కె. టి. వీరరాఘవాచార్యులు వంటి రచయితలు (History of Tirupati; Tirupati 1977) వ్రాసినవియు Balaji Venkateswara, Tirupati, 1980 మరికొన్నియు ఈ దేవాలయమును గూర్చి సంక్షిప్తముగా కొంత తెలియజేయుచున్నది. ఆ కారణమున ఇప్పుడీ ఆలయ—మును, దాని శిల్ప వాస్తు విశేషములను గురించి విశేషాధ్యయనం చేసి వివరించుటకు పూనుకొనడమైనది.

మొదటి అధ్యాయము ఉపోద్ఘాత రూపమున నుండి, యోగి మల్లవరమును దాని భౌగోళికస్థితిని, వివరించి ఆలయ విశేషములను వర్ణించుటకు ప్రత్యేకింపబడినది.

రెండవ అధ్యాయములో ప్రాచీన శిలాశాసనాదికము నాధారమును గ్రహించి, ఈ ప్రదేశపు చారిత్రక ప్రస్థభూమి వివరింపబడినది.

మూడవ అధ్యాయము రెండు భాగములుగా విభజింపబడినది. మొదటి భాగములో పరాశరేశ్వరాలయములోని గర్భాలయము తక్కిన ఆలయ సంబంధి నిర్మాణములను

---

* ఇటీవల తిరుమల—తిరుపతి దేవస్థానము వారిక్కడ జీర్ణోద్ధరణ కార్యక్రమము నిర్వహించిరి.

వర్ణించబడినవి. ఈ నిర్మాణముల కొలతలు చూపబడినవి. రెండవ భాగములో నిర్మాణ విశేషములను, శిల్ప విశేషములను వివరించు ప్రయత్నము జరిగినది.

నాల్గవ అధ్యాయము శిల్పము, మూర్తికళ అనువాటి వివరణమునకు ప్రత్యేకింప బడినది. దక్షిణామూర్తి, బ్రహ్మ, విష్ణు మొదలగు మూర్తి శిల్పములు వర్ణించబడినవి. ఈ తర్వాత ఉపసంహార ప్రకరణమున్నది. గ్రంథములో కొన్ని చిత్రపటముల ఫోటోలు ఆలయపు ప్లాను శాసనముల తిదివారీ పట్టిక, మరియు అవసరమైన గ్రంథసూచన కూడ చేర్చబడినది.



# చారిత్రిక ప్రస్థభూమి

యోగిమల్లవరమును గూర్చి తెలుపు శాసనములు చోళరాజుల కాలమునాటివి. వీనిలో సర్వాధిక ప్రాచీన శాసనము చోళ చక్రవర్తి రాజ రాజ ప్రథముని 23వ రాజ్య వర్షమున (క్రీ. శ. 1008-09) వెలువడినది[1]. అన్నింటికన్నా ఆఖరున వెలువడిన శాసనము రాజ రాజ తృతీయుని 14వ రాజ్య వర్షమునకు (క్రీ. శ. 1229-30)[2] చెందినది.

కాని చిత్తూరు జిల్లాలో అన్యత్ర లభించిన శాసనములను బట్టి కూడా ఆనాటి ఈ ప్రాంతపు చారిత్రక విశేషములు క్లుప్తముగానైనా తెలియదగినవి. చిత్తూరు జిల్లాలో అన్నింటికన్నా మొదట లభించిన శాసనము రేనాటి చోళులది . వీరు రేనాటి పాలకులు, వీరి వెనుక ఈ భాగమున వైదుంబులు, బాణులు, నొలంబులు, పశ్చిమ గాంగులు రాష్ట్రకూటులు తమ అధిపత్యమును నెరపిరి.

## రేనాటిచోళులు:

మీద చెప్పినట్లు చిత్తూరు జిల్లాలో అన్నింటికన్నా మొదట లభించిన శాసనము రేనాటి చోళులది[4]. వీరు రేనాడు_7000 పాలకులు[5]. వీరి పరిపాలన క్రీ. శ. ఆరవ శతాబ్దమున నారంభించి, ఏడవ శతాబ్దపు మధ్యకాలము వరకు సాగినది.[6]. ఈ రాజులలో ఒక్క పుణ్య కుమారుని పేర వెలసిన శాసనము మాత్రమే ఇచట లభించినది. అది మదనపల్లె తాలూకా, చిప్పిలిలో దొరికినది[7]. దీని లిపి కన్నడము, కాలము క్రీ. శ. ఏడవ శతాబ్దము.

---

* తెలుగులో మొదటి శాసనము వెలయించిన కీర్తి యీ రాజులకు చెందును.

## వైదుంబులు :

రేనాటి చోళుల వెనుక ఈ ప్రాంతము వైదుంబుల వశమైనది. వీరిని గురించి తమిళనాడు ధర్మపురి జిల్లాలోను, ఆంధ్ర ప్రాంతపు కడప, చిత్తూరు జిల్లాలోను లభించిన శాసనముల వలన మనకు కొంతవరకు తెలియుచున్నది. వీరి మొదటి నివాస స్థలము, చిత్తూరు జిల్లాలోని వైదుంబు ద్రోణి[8] (ద్రోణి = పట్టణము) అనియు, అదియే వీరి రాజధాని[9] అనియు తెలియుచున్నది. ఈ రాజులను గురించి బోదినాయుని పల్లి[10] పుంగనూరు తాలూకాలోని కాపల్లి[11] వాయల్పాడు తాలూకాలోని కలకడ[12], వెలిగొల్లు[13], మదనపల్లి తాలూకాలోని ముదివేడు[14] లలో లభించిన శాసనముల వలన తెలియుచున్నది. వీనిలో వీరమహారాజు, గండత్రినేత్ర, భువనత్రినేత్ర, ఇరుగ మహారాజు, తివలీశులను వారి గూర్చి ప్రస్తావనలున్నవి. అంతిమ పాలకుడైన తిదలీశుని (క్రీ. శ. 1105–1119) గురించి కలకడ శాసన లేఖలో ప్రస్తావించబడినది[15]. ఈ శాసన లేఖ వలన ఈ రాజు మారసన్ అను వైదుంబుల పరంపరాగత బిరుదమును వహించినట్లు తెలియుచున్నది. ఈ శాసనము ప్రథమ కులోత్తుంగ చోళుని శివ రాజ్యవర్షమున (క్రీ శ. 1118 19) వెలువడినది[16]. తిదలీశుని వెనుక ఈ వంశములోని వారెవరును చిత్తూరు జిల్లా శాసనములలో పేర్కొనబడలేదు. అనగా, ఆ తర్వాత చోళుల సామంతులుగా కూడా వైదుంబుల ఆధిపత్యము ముగిసినట్లెంచ వచ్చును.

## బాణులు :

బాణులకు చిత్తూరు జిల్లాలోను, పరిసర ప్రాంతములందును, కర్ణాటకములోని కోలారు ప్రాంతమునను కూడా సంబంధములున్నట్లు తెలియుచున్నది. ఇచ్చటి సామంత రాజ వంశములలో వీరు ముఖ్యులు.

చిత్తూరు జిల్లాలో వీరి శాసనములు 32 వరకు లభించినవి[17]. ప్రారంభకాలపు శాసనములలో వీరి వంశీయులు "ఆంధ్రాపథ పశ్చిమతః క్షితిపులు"గా పేర్కొనబడిరి[18]. అనగా ఆంధ్రా పథము (ఆంధ్రప్రదేశమేగు మార్గము)నకు పశ్చిమమున, వడుగావలి

వెలర్కు అను ప్రాంతమున వీరుండినట్లు స్పష్టమగుచున్నది వీరి అధీనములో నున్న ప్రదేశమునకు "పెరుంబాణపాడి" అని ప్రసిద్ధి. ఇది వడుగావలి-12000లో నొకటిగా ముడియనూరు తామ్ర శాసనములో పేర్కొనబడినది19. 'బాణరాజ్యము' అనుటకు తమిళ భాషాంతరమే "పెరుంబాణపాడి" వీరి వంశవృక్షము ఉదయేందిరము20, గుడి మల్లములో21 లభించిన విక్రమాదిత్యుని తామ్ర శాసనములలోను, ముడియనూరులో22 దొరికిన మల్లదేవుని తామ్రశాసనములోను వర్ణింపబడినది. ఆంధ్రదేశపు పశ్చిమ భాగ-ముగా నున్న యీ ప్రాంతమును పాలించిన పేరొక రాజైన జయనందివర్మను, గుడి మల్లం23 (కాళహస్తి) దాన లేఖలో పేర్కొనబడిన నందివర్మగా గుర్తించిరి.

ఈ రాజులలో కొందరు పల్లవులకు, రాష్ట్రకూటులకు, చోళులకు మధ్య జరిగిన యుద్ధములలో పాల్గొనుటయేగాక, పరిసరపు సామంతులైన వైదుంబులతోను, పశ్చిమ గాంగులతోను, నొళంబులతోను కూడా పోరాడిరి. ఇతర సామంత రాజ వంశముల వారితో వివాహ సంబంధములు నెరిపి వీరు బలపడిరి. ఈ వంశపు ప్రథమ విక్రమాదిత్యుడు గాంగరాజైన ప్రథమ పృథ్వీపతి కుమార్తె కుందవ్వ అను నవ మహా దేవిని వివాహమాడెను24.

ఈ సందర్భములో గమనింపదగిన విశేషమేమనగా, పుంగనూరు తాలూకాలో లభించిన బాణ శాసనములలో దీనియందును రాజుల పేర్లు పేర్కొనబడక పోవుట. ఈ కారణముచేత పెద్దవెలగటూరు25 కర్షణపల్లి26, చలమంగళం27, ఎంబాడి28 పుదు పట్లు29 లేఖలలో పేర్కొనబడిన మహాబలిబాణరస ఎవరో సరిగా గుర్తింప వీలు లేకున్నది. అయినను, ఈ శాసనలేఖలను తృతీయ విక్రమాదిత్యుని పాలనా కాలము నాటివని చెప్పవచ్చును. మదనపల్లి తాలూకాలోని చిప్పిలి30, చంద్రగిరి తాలూకాలోని అవిలాల31, పుంగనూరు తాలూకాలోని బూడిదపల్లి32, ఉదయేందిరము33 లలో లభించిన పురాలేఖలలో ఈ రాజులు ప్రస్తావింపబడిరి. వీనిలో మల్లదేవ, ప్రథమ విక్రమాదిత్య జయమేరు, బాణ విద్యాధర, విజయాదిత్య పుగల్విప్పొరగండ అను బాణ రాజులు పేర్కొనబడిరి. ఈ వెనుక బాణుల రాజ్యము చోళరాజైన ప్రథమ పరాంత కునికి వశమైనది. అతడీప్రాంతమున తన ప్రాదేశిక పాలకులను నియమించెను.

## నొలంబులు :

చిత్తూరు ప్రాంతము నొలంబులు లేదా "నొలంబ పల్లవులు" అనబడు వేరొక చిన్న సామంత రాజవంశపు పాలనలో కూడా కొన్నాళ్ళున్నది. నొలంబవాడి-32000పై క్రీ. శ. తొమ్మిదవ శతాబ్దమున వీరి ఆధిపత్యము చెల్లినది.34. చిత్తూరు జిల్లాలో నేటి వరకు లభించిన నొలంబ శాసనములలో మొదటిది నొలంబవాడి రాయరస అను వానిది. ఈ శాసనము పుంగనూరు తాలూకా కలత్తూరు35లో దొరికినది. కాని దీనిలో తేదీలేదు. అయినమా శాసన లిపిని బట్టి ఈ రాజును మహేంద్ర ప్రథమునిగా గుర్తించిరి. తర్వాతి నొలంబరాజు మహేంద్ర ద్వితీయుడు. చిత్తూరు జిల్లా శాసనములలో పేర్కొనబడెను. ఈ శాసనములు క్రీ. శ పదవ శతాబ్దానికి చెందినవి. వీటి లిపి కన్నడము. ఇవి పుంగనూరు తాలూకాలోని నేలపల్లి36, మేగండ్లపల్లి37 గ్రామములలో లభించినవి. కాని పదవ శతాబ్దపు చివరవరకు వెనుకటి చాళుక్యులు, చోళులు ప్రభువులైరి. వీరి దాటికి మహేంద్ర ద్వితీయుని పాలనలో స్వతంత్రులుగా నున్న నొలంబులు తమ అధికార-మును కోల్పోయిరి

## పశ్చిమ గాంగులు ,

చిత్తూరు జిల్లా భాగములపై శాసనము నెరపిన వేరొక రాజవంశము పశ్చిమ గాంగులది. వీరి ఆధిపత్యము క్రీ. శ. నాల్గవ శతాబ్దపు రెండవ భాగమున ప్రారంభించి నట్లు తెలియుచున్నది. వీరు పల్లవులకు సామంతులు38. ఈ వంశము వాడైన హరివర్మ (క్రీ. శ. 450-460) అను నతనికి పట్టము కట్టిన పల్లవరాజు సింహవర్మ ప్రథముడు అతనిని బాణరాజుల ననగ్రదొక్కుటకు పంపెను39. జిల్లాలో దొరికిన పశ్చిమ గాంగ రాజుల శాసనములలో మొదటిది పుంగనూరు తాలూకా కర్షణపల్లిలో లభించినది. దీనిలో శివమార ద్వితీయుని కుమారుడైన పృథ్వీపతి గంగ వాటిపై కొన్ని భాగములు తేలినట్లు పేర్కొనబడినది40, బోడినాయనపల్లి41 శిలలో పెర్మాడి అనువాని పాలన ముదాహరింప బడినది. అతనిని పుంగనూరు, మదనపల్లిల ప్రాంతములలో కొన్ని భాగముల కలిపిన

పులినాడు ప్రదేశమేలిన పృథ్వీపతి ద్వితీయునిగా గుర్తించిరి. ఇతడు పృథ్వీపతి ప్రథముని మనుమడు. ఈ పశ్చిమ గాంగుల పరిపాలన క్రీ. శ. 1004లో వీరి రాజధాని తలకాడను చోళులాక్రమించిన పిదప క్రమముగా నంతమైనది[42]

## రాష్ట్రకూటులు :

రాష్ట్రకూటులను పేర్కొనిన ప్రప్రథమ శాసనము చిత్తూరు జిల్లా, కాంపల్లిలో[43] దొరికిన కన్నర దేవుని శాసనములోనిది. ఈ శాసన రేఖలు కన్నడ లిపిలో వ్రాయబడినవి. ఇవి క్రీ. శ. 9వ శతాబ్దికి చెందినవి. వీనిలో రెండు అదే ప్రదేశములో దొరికి కన్నర దేవునే రెండవ కృష్ణునిగా పేర్కొనుచున్నవి[44]. దీని వలన కృష్ణుని వంశాధిపత్యము ఇంతవరకు సాగినట్లు స్పష్టముగా తెలియుచున్నది.

చిత్తూరు జిల్లాలోని కొన్ని భాగములు చోళరాజులైన ఆదిత్య ప్రథమ, పరాంతక ప్రథముల ఆధిపత్యములోనికి వచ్చిన పిదప రాష్ట్రకూటుల దృష్టి దక్షిణముపై సాగినది, ఇది క్రీ. శ. 949లో పరాంతక ప్రథముని రాజ్యకాలమున జరిగినది రాష్ట్రకూటులప్పుడు మూడవ కృష్ణుని జెండాక్రింద తొండమండలము నందు ప్రవేశించిరి[45]. మూడవ కృష్ణుని శాసనములలో నొకదానియందు వజ్ర దేవుడను వాని పులినాడు ప్రదేశ పాలకునిగా నియమించినట్లు వ్రాయబడినది[46]. వజ్రదేవుని గూర్చి చెప్పిన మొదటి శాసనము మూడవకృష్ణుని 22వ రాజ్య వర్షమున పుంగనూరు తాలూకా సివది[47]లో వెలువడినది. మూడవ కృష్ణుని వశమైన యీ ప్రదేశమును తిరిగి రాబట్టుకొనుటకు చోళరాజు గండరాదిత్యుడు ప్రయత్నించెనేగాని కృతకృత్యుడు కాలేదు. ఉత్తమ చోళుని కాలమున (క్రీ. శ. 970–85) తిరిగి యీ ప్రాంతములో నధిక భాగము రాష్ట్రకూటుల నుండి రాబట్టుకొనబడినది[48].

## చోళులు :

చిత్తూరు జిల్లాలో చోళచక్రవర్తులకు, వారి సామంత రాజులకు చెందిన శాసన

ములెన్నో దొరికినవి49. ఈ శాసనముల వలన యోగిమల్లవరం పరిసర ప్రాంతము పెరుంబాణప్పాడికి చెందిన తిరువేంగడ కొట్టములో నొక భాగమైన కుడవూరు నాడులో నుండెడిదని తెలియుచున్నది. ఇది ఆనాటి జయంగొండ చోళమండలంలో సంతర్భాగము. కుడవూర్ నాడు, తిరుక్కుడవూర్ నాడు అనికూడా పిల్వబడెడిది50. నేటి తిరుపతి పరిసర గ్రామములన్నియు ఈ కుడవూరునాడులో వుండెడివి. యోగిమల్లవరమునకు చెందిన శాసనములలో మొట్ట మొదటిది చోళచక్రవర్తి రాజ రాజ ప్రథముని 22వ రాజ్యవర్షమున వెలసినది51. ఇది ఈ దేవాలయములో ఆగ్నేయ భాగమునున్న మంటప స్తంభముపై వ్రాయబడినది. ఇందులో వ్రాసిన తిధిని బట్టి ఇది రాజరాజ ప్రథముని 23వ రాజ్యవర్షమున 80 వ దినమున (క్రీ. శ. 1008) వెలసినట్లు తెలియుచున్నది.

ఈ శాసనములో రాజరాజ ప్రథముని సేనానియైన నంబన్ కుట్టడి అను పేరిట జయంగొండ చోళమువాయిరం అనునతడు పరాశరేశ్వరాలయమునకు దానముగా ఇచ్చిన 26 1/4 కళంజాల బంగారమును గూర్చి వివరింపబడినది. ఈ బంగారము దానముకల్లలెక్కాల్* తో తూపించి యిచ్చినది52. శ్రీకాళహస్తిలో53 దొరికిన వేరొక శిలలో చోళవేలాన్ అను వింకొక సేనాని పేరు తెలియుచున్నది. రాజరాజ ప్రథమునికి చెందిన ఈ జిల్లాలో దొరికిన శాసనములలో అతని రాజ్యము ప్రవర్ధమానముగా పెరుగుచున్నట్లు గాంధగళమ్ము అతని ప్రశస్తిపు శాసనము గుడిమల్లములోనిది. అది అతని రెండవ రాజ్యవర్షమున వెలసినది54. అంతిమ శాసనము కాళహస్తిలో లభించినది. అతని 27వ రాజ్యవర్షమునే వెలవడినది55.

రాజరాజ ప్రథముని కుమారుడు రాజేంద్ర ప్రథముడు. ఈ దేవాలయములో

---

* ఈ పదము "తూనికరాయి"ని తెలుపును. మధ్యవర్తులచే తూకము జరిగెడిది. వీరు బంగారము స్వచ్ఛమా కాదా అనికూడా నిర్ణయించెడివారు. బహుశా యీ తూనిక రాయిని వారు తమతో తీసుకొని పోవుచుండిరని యెంచవచ్చును.

అతని శాసనములేవియు లభింపవు. కాని అతని ప్రప్రథమ శాసనము కాళహస్తిలో లభించినది. అది అతని 3వ రాజ్యవర్షమునకు (క్రీ. శ 1014_15) చెందినది[56]. అతని అంతిమ శాసనము కూడా అదే ప్రదేశములో, అతని 24వ రాజ్యవర్షమున (క్రీ.శ, 1035-36 )[57] వెలసి లభించినది. రాజేంద్రప్రథముని శాసనములలో, అనాడే మండలములో కార్యవాహకులైన పదుగురు రాజ్యాధికార్ల పేర్లు ఉల్లేఖింపబడినవి.

ఈ జిల్లాలో ఇంతవరకు రాజాధిరాజ ప్రథముని కాలమునకు చెందిన ఎనిమిది శాసనములు లభించినవి. కాని ఒకటికూడా ఈ దేవాలయమునకు చెందినదికాదు. ఇతని తర్వాత వచ్చిన రాజరాజ ద్వితీయుని శాసనములలో నొకటి చిత్తూరు జిల్లా పెద్ద తిప్పసముద్రము[58]లో దొరికినది.

వీర రాజేంద్రుని కాలమునకు చెందిన శాసన మొకటి అతని 7వ రాజ్యవర్షము నాటిది. (క్రీ. శ. 1069_70)[59] ఈ దేవాలయములో లభించినది ఇందులో ఈ రాజు "సకలభువనాశ్రయ" "మేదిని వల్లభ" అను చాళుక్య బిరుదములతో బాటు "రవికుల తిలక[60] "ఆహవమల్లకులకాల" "పాండ్యకులాంతక" "రాజాశ్రయ" "రాజరాజేంద్ర" "వీరచోళ" "కరికాలచోళ" అను చోళరాజు బిరుదములు కూడా వహించినట్లు ప్రకటింపబడెను. తన చాళుక్య విరోధులైన ఆహవమల్ల ప్రథమసోమేశ్వరులను జయించి ఇతడే బిరుదములు గ్రహించి యుండవచ్చును. ప్రస్తుత శాసనములో ఇతడిచ్చిన కొన్ని అను దానములు వర్ణింపబడినవి. ఈ దానములితడు విజయరాజేంద్ర చోళ మండలములోని పల్లకుండనాడులో నూరింగి గ్రామమున, పాగాలై నదీతీరమునగల తన రాజమందిరములో మండగ చేసినట్లు వ్రాయబడినది ఈ నూరంగి బహుశా కోలారు సమీపమునందుండి యుండవచ్చును. విజయ రాజేంద్రమండలములో అంతర్భాగమైన కువలాలనాడులో ప్రధాన నగరము కోలారు[61].

ప్రథమ కోలోత్తుంగుని మూడు శాసనములు పరాశరేశ్వరాలయములో లభించి_ నవి. వీటిలో మొదటిది అతని 24వ రాజ్యవర్షమునకు (క్రీ. శ. 1903_94) చెందినది. ఇందులో ఆలయ సేవకుడైన తిరుచ్చిరాముల నంబి అను వానికి, ఆలయములో వెలుగు నిత్య దీపములుంచుటకై 128 గోవులను దానమిచ్చినట్లు వ్రాయబడినది[62].

ఇతనికి చెందిన రెండవ శాసనము ఇతని 36వ రాజ్య వర్షమున (క్రీ. శ. 1105-06) వెలసినది. దీనిలో కుడవూరునాడులోని భరద్వాజ కన్నన్ వాసుదేవన్ అను ఇరువిక్కి ఉళగాండచోళ బ్రహ్మమారాయని కోరికపై మున్నానిపూడి అను శివపాద శేఖర నల్లూరు గ్రామమును దేవదాన గ్రామముగా గుర్తించి రాజసుంకము లన్నింటి నుండి మినహాయించినట్లు వ్రాయబడినది. కన్నన్ వాసుదేవునికి ఇరువిక్కి ఉళగాండ చోళ బిరుదమిచ్చినట్లున్నది. ఇదిబహుశా ఈ ప్రాంతములోఆనాటి అస్తవ్యస్త పరిస్థితులను అంధకారము (ఇరుల్)ను పోగొట్టి రాజ్యమునకు శ్రేయము చేకూర్చినదానికి బహూకృతి కావచ్చును.[63]

కులోత్తుంగుని చెందిన మూడవ శాసనము అతని 41వ రాజ్య వర్షమున (క్రీ శ. 1110-11) వెలసినదికాని ఇది ఖండితమగుట దుర్భాగ్యము[64] ఈశాసనములో తిరుచ్చుగనూరుకు చెందిన తిప్పలాదీశ్వరముడైయార్ దేవ కార్యకర్తలు పంచవేది వాసీ సురముడైయాన్ మహాదేవరకు కొంతభూమి విక్రయించినట్లు తెలుపబడినది. దీనిలో తిరుక్కాలత్తి శ్రీ మహేశ్వరులకు ఉడైయార్ పట్టికాసు, కల్లు సుంకములు మినహాయించినట్లు కూడు తెలుపబడినది.

పరాశరేశ్వరాలయములో విక్రమచోళునికి చెందిన ఒకే ఒక శాసనము లభించినది. ఇది అతని 15వ రాజ్యవర్షమున (క్రీ. శ. 1132-33)[65] వెలసినది, ఇందులో రాజేంద్రచోళ మండలములోని తిరువెంగడ కొట్టపు కుడవూరునాడులో వున్న తిరుచ్చగనూరులోని తిప్పలాదీశ్వరముడైయారు దేవుని కైంకర్యములకు. తిరువీధి సేవకు కొంతభూమిని దానమిచ్చినట్లు వ్రాయబడినది.

తర్వాత రాజైన కులోత్తుంగ తృతీయునికి చెందిన ఒకే ఒక శాసనము అతని 3వ రాజ్య వర్షమున (క్రీ. శ. 1180-81)[66] వెలువడినట్లు లభించుచున్నది. ఇందులో నరసింగదేవ యాదవ రాయునిచే తిరుచ్చగనూరులోని తిప్పలాదీశ్వరముడైయ మహా-దేవరకు రెండు నిత్యదీపములుంచుటకై దేవదాన గ్రామమైన మున్నైనపూండిని సర్వకర విముక్తము గావించినట్లు వ్రాయబడినది. ఈ శాసనము వలన మూడవ కులోత్తుంగుని

సామంతుడైన ఈ నరసింగదేవ యాదవరాయనికి కనుప్పూర పురవరాధీశ్వర, కరవాల భైరవ, వేంకటనాథ పాదారాధక అను బిరుదములున్నట్లు తెలియుచున్నవి. ఇతరత్ర లభించిన సాక్ష్యాధారలము బట్టి ఈ వీర నరసింగదేవుడు ఘట్టి దేవ యాదవరాయని తర్వాత రాజ్యమునకు వచ్చినట్లు తెలియుచున్నది ఈ శాసనాధికము వలన కులోత్తుంగ ప్రథముని కాలముననే తొలిసారిగా, రాజ్య కార్యనిర్వాహకులకు మారుగా సామంతులే శాసనాధికారులైనట్లు తెలియుచున్నవి. కనుప్పారునుండి వచ్చిన యాదవరాజులు చోళ సామంతులుగా ఈ ప్రదేశముపై శాసనాధికారము వహించిరి. జయంగొండ చోళమండలములోని తిరువేంగడ కొట్టములోనే కనుప్పారునాడు కూడా చేరియుండినట్లు స్పష్టమగుచున్నది.67

శాసనాధారముల వలన ఈ వీరనరసింగదేవుడు దానకర్తగా గుర్తింపబడుచున్నాడు68. ఈ శాసనములలో ఇతడు సమధిగత "పంచమహాశబ్ద" 'మహామండలేశ్వర" వేంగీవల్లభ" గోదావరి తీర కరవాలభైరవ" "కనుప్పారు పురవరాధీశ్వరా" అను బిరుదములతోబాటు "తిరువిక్రమ దేవ" అను బిరుదుతో కూడా ప్రశంసింపబడెను. చోళుల పరముగా నెన్నో వీరకృత్యములు నిర్వర్తించి యితడీ ''తిరువిక్రమదేవ" బిరుదము సాధించినట్లున్నది. యాదవరాజరాజు అవరాజ్యవర్షమునకు (క్రీ.శ. 1221-22) చెందిన శాసనమొకటి ఈ ఆలయములో లభించినది. దీనిలో వీరనరసింగదేవునికి, ఉరట్టి కాడవ రాయలతో జరిగిన పోరాటము పేర్కొనబడినది69. ఈ ఉరట్టి ప్రస్తుతము తమిళనాడు చెంగల్పట్టు జిల్లాలో నున్న ఉరట్టిగా గుర్తింపబడినది69A.

ఆలయములో లభించిన వేరొక శాసనము క్రీ. శ. 1324_25 నాటిది. అది వీరనరసింగదేవుని ప్రాంతపు పాలకునిగా (తిన్నండిరాయ) అనగా తిరుక్కుడవూరు నాడు పాలకునిగా పేర్కొనబడుచున్నది70. మరికొన్ని శాసనముల వలన ఈ వీర నరసింగదేవునికి "సోలంస్వై యార్" అనియు "లక్ష్మిదేవి" అనియు ఇరువురు కుమార్తె లుండినట్లు తెలియు చున్నది71.

మూడవరాజరాజు వెనుక మూడవ కులోత్తుంగుడు రాజ్యమునకు వచ్చెను. అతని 6-14వ రాజ్యవర్షముల మధ్య వెలసిన నాలుగు శాసనములు లభించినవి. దానిలో మొదటిది (క్రీ. శ. 1221-22)72 వీరనరసింగరాయనికిని, కాడవరాయనికిని ఉరత్తిలో జరిగిన మునుపు చెప్పిన యుద్ధమును ప్రసంగించుచున్నది. ఈశాసనములలో ఉడైయార్ కుమారుడైన పొక్కన్ లేదా పాండియాదరాయర్ అనునతడు తనమేనల్లుడు (మరుమగన్) నారాయణపిళ్ళె యశోలాభమునకు గాను "కడమై అయం" "పోర్క్కడమై" "పడికావల్", "వెట్టి" "వరిశై" "కోలావరి" అను సుంకములను మాఫుచేసి ధూదానమిచ్చినట్లు వ్రాయబడినది. ఈ నారాయణ పిళ్ళె కాడవరాయని ఎదిరించి మీద చెప్పిన యుద్ధంలో మరణించినట్లున్నది.

తర్వాతి రెండు శాసనములు మూడవరాజరాజు 9వ రాజ్యవర్షమునకు చెందినవి. వీనిలో వీరనరసింగదేవయాదవరాయ సామంతరాజు ప్రశంసకూడా వున్నది. ఒకదానిలో కుడినై 26 1/4 కలంజుల బంగారు దానమును, దానితో తిరుచ్చుగనూరు సభవారు చేయవలసిన దేవకైంకర్యములు పేర్కొనబడినవి. దేవాలయపు శివబ్రాహ్మణులీ దానము గ్రహించిరి73.

రెండవ శాసనము ప్రముఖమైనది. ఇందులో సాళుక్కి నరసింగదేవ యాదవరాయలుచే గావింపబడిన ఒక విషయమును గూర్చిన విచారణ కార్యము వర్ణింపబడినది. దీనిలో ఏతని ప్రాదేశిక పాలకునిగా పేర్కొనబడినది. యాదవరాయలు సభవారిని 26 1/4 కలంజుల బంగారమును దేవాలయ స్వర్ణ భాండరమునకు చేర్చవలసినదని ఆజ్ఞాపించెను. కారణము వారి దానము ప్రకారము ఆలయమునకిచ్చుచుండవలసిన బియ్యము, చింతపండు, పెరుగు, తేనె, మావులు, మిరియాలు, పసుపు, లేత కొబ్బరి కాయలు, నెమరపప్పు, చందనము, తమలపాకులు, వక్కలు వంటి అవశ్యక వస్తువులు మకరసంక్రమణము నాడు తెచ్చియిచ్చుట మానివేసిరి. ఈ దానము వంబన్ కుట్టి అను నతడు మొదటిరాజరాజు 28వ రాజ్య వర్షమున 80వ దినమున గావించెను. గమనింపదగిన విషయమేమనగా 200 సంవత్సరములు దాటిన పిదప యీ దానము గూర్చి

విచారణ జరిపి, కైంకర్యము జరుపుటలో తప్పిదమొనర్చినవారిని దండించి అధాన కైంకర్యమును యధావిధిగా తిరిగి జరిపించుట[74]. ఈ సందర్భములో శ్రీ కాళహస్తీశ్వరాలయములోని ఒక శాసనములోని విషయములు కూడా తెలుసుకొనదగినవి[75]. అందులో కూడా ఇట్టి విచారణ కార్యక్రమము వర్ణింపబడినది. దీనిని కంకాణి అధికారి నిర్వహించి పర్యవసానముగా దేవాలయమునకు ప్రతి నిత్యము ఇవ్వవలసిన నెయ్యి, పెరుగు యీయనందుకు ఉపాసికులను నష్టపూర్తి కల్గించునట్లు శాసించెను. ఉపాసికులు సంబంధితాధికారులవద్ద నష్టపూర్తికివలసిన రొక్కమిచ్చుటకు ఒప్పుకొనిరి. ఈ శాసన పాఠము వలన, చోళరాజుల కాలమున దేవాలయ వ్యవహారములపై నేవిధమైన రాజ్యాధికార వీక్షణముండెడిదో తెలియుచున్నది[76].

అన్నింటి కన్నా చివరిదైన శాసనము మూడవరాజరాజు కాలము (క్రీ. శ. 1229-30)[77] నాటి శాసనమీ ఆలయమున కిచ్చిన సుంక పరిహార శాసనము. ఇందులో వీరనరసింగదేవ పుట్టేరిచే మున్నైపూండి గ్రామములో వసూలు చేయబడు చున్న నగదు, ధాన్య సుంకములు రెండునూ తిరుమాపి తిరువాళ్ళ తిరువీధి ఉత్సవము కొరకు పొక్కన్ అను పొండియాదరాయర్ వలన వీరనరసింగదేవ పిళ్ళెయారు యాగోలాభమునకై మాపుచేసినట్లు వ్రాయబడినది.

ఇంతవరకు చూసినదానినిబట్టి చోళరాజుల కాలములో వరాహేశ్వరాలయము మంచి ప్రాముఖ్యత వహించియుండినట్లు స్పష్టమగుచున్నది. కాని మూడవ రాజరాజు వెనుక ఈ ఆలయమునకు సంబంధించిన శాసన మొకటియు లభింపకుండుట ఆశ్చర్యకరమైన విషయము.

## సందర్భ గ్రంథములు


1. S. I. I., Vol. XVII, No. 300

2. Ibid., No. 304

3. Ibid , Vol. IX, part-I, No 400

4. Ibid

5. Ep. Ind, Vol. XXVII, p. 225

6 Ibid., p. 248

7 S. I. I., Vol. IX, part-I, No. 400

8. A.P.R.G. Ep. 1965 part II, pp. 87-92; M. D. Sampath, Chittoor through the ages, p. 21

9. Ep. Ind, Vol. XXIV, p. 187

10. A.R. Ep, No. 183 of 1931-32

11. Ibid. 1933-34, part-II para 5, p. 30

12. Ep. Ind. Vol XXX, pp. 282-84., A.R. Ep., Nos 444 & 445 of 1940-41

13. Ibid, Vol. XXIV, p. 185 Ibid No. 314 of 192[illegible]

14. S I I., Vol. X, No. 6[illegible]8

15. Ep. Ind,. Vol. XXX, inscription C. PP. 286-287: M. D. sampath, Op Cit, P. 34.

16. Ibid., P. 286 & 287

17 Chittoor District Gazetters, P. 26

18 Ep Ind , Vol. III, P. 76 lines 21

19 Ind. Ant., Vol. XV. P. 272: Ep. carn., Vol. X, Md. 157
[illegible] Ind. Vol. III, pp. 75-76

21 Ibid., Vol. XVII, PP. 2-4: M. D. Sampath, Op. Cit, P. 35.

22 Ind., Ant., Vol. XV, pp. 172-77 and Text pp. 174-76 Ep. Carn Vol. X, Md. 157.

23 Ep. Ind., Vol. XI, P. 222 and 224-225; S. I. I, Vol. XIII, Nos. 524 & 526.

24 S. I. I, Vol. III, part-I, Nos. 47. & 48, pp. 99-100,

25 A. R. Ep, 1931-32, Nos. 229 & 230.

26 S I. I, Vol. IX, part I, No. 12.

27 Ibid , No. 7.

28 Ibid., No 10.

29 Ibid , No. 9.

30 S. I. I, Vol. IX, part-I, No. 1.

31 A. R. Ep., 1938, No. 188: contra; Ibid., part-II.

32 S. I, I., Vol. IX, part I, No. 2

33 Ep. Ind., Vol. III, p. 76.

34 C. D. G., p. 28.

35 S. I. I., Vol. VI, No. 561.

36 Ibid, Vol. IX, part-I, No. 41

37 A. R. Ep., 1931-32, No. 208.

38 C. D. G., p. 27.

39 Ibid.

40 Ibid.

41 A. R. Ep, 1931-32, No. 177

42 C. D. G., p. 28.

43 A. R. Ep. 1933-34, No. 170, & 168.

44 Ep. Ind,. Vol XXVI p. 122 ff.

45 A· R. Ep,, 1931-32, Nos. 236 & 237

46 Ibid,. No 236

47 Ibid.

48 C. D. G,. p. 24-25.

49 A. R. Ep., 1931, Nos 32, 61; S. I. I. Vol. *X*VII, Nos. 287 290, 286: Ibid. Vol. VI*I*I, 524 & 529.

50 Ep. Ind., Vol. *X*I, *P* 226. ff.

51 S. I. I., Vol. *X*VII, No. 300

52 S. I. Ti, II, *P*art.II, E. Gl.

53 S. I. I, Vol. *X*VII, No 323

54 Ibid., Vol. VIII, No. 526

55 Ibid., Vol. '*X*VII, No 313

56 Ibid., No. 329.

57 Ibid., No. 318

58 Ibid., Vol. I*X*, *P*art-I, No. 320

59 Ibid., Vol. *X*VII, No. 301.

60 Ibid., Vol. III, pp. 197-198., Ibid., Vol, *X*VII, No. 301.

61 Ep. Carn., Vol. *X*. KI, 108

62 S. I. I., Vol. *X*VII, No. 293

62-A Ibid,, No. 298

63 K. A. Nilakanta Sastri, The Colas, (Second, edition, 1955)

64 Ibid., No, 292

65 Ibid., No. 295.

66 Ibid., No. 294.

67 A. R. Ep, 1922, No. 136; S. I. I. Vol. VIII, No. 379

68 Ibid., 1922, No. 120.

69 S. I. I. Vol. *XVII*, No. 299

69-A K. N. Sastry, The Colas, *P*. 420

70 S. I. I, Vol. VIII, No. 279, Text lines 30 & 31.

71 A. R. Ep...1922, No 156, 146 of 1893 & 195 of 1903.

72 S. I. I, Vol. *XVII*, No. 299.

73 Ibid., No. 296.

74 Ibid., No. 297.

75 Ibid., No, 328.

76 K. N. Sastry, Op. Cit. *P*. 470.

77 S. I. I., Vol. *XVII*, No. 304.

# వాస్తు శిల్ప నిర్మాణ విశేషములు

ఈ అధ్యాయము దేవాలయనిర్మాణకల్పన, కాలము, వాస్తు విశేషములు వివరించునది.

## భాగము-1

ఈ భాగములో ముఖ్యాలయ, పరివారాలయముల సంస్థితి నిర్మాణములు వివరించుచూ పరాశరేశ్వరాలయ సముదాయము వర్ణింపబడినది. వీటి కొలతలు మున్నగునవి భూవిస్తారపరిమాణ పటము (ప్లాను) (చిత్ర. 1)లో చూపబడినవి. చోళదేవాలయములలో మధ్యకాలమునకు చెందిన వాటివలనే యీపరాశరేశ్వరాలయము కూడా ఒకసారిగా నిర్మింపబడినది. ఆలయములో వేర్వేరు భాగములలో నున్న శాసనములవలన వీటి నిర్మాణ కాలము నిశ్చయముగా తెలుసుకొనవచ్చును. రెండవ భాగములో శిల్ప విశేషములు పేర్కొనబడినవి.

## మొదటి ఆవరణము :

మొదటి ప్రాకారములో, గర్భాలయములో నేడు పరాశరేశ్వరుడని పిల్వబడుచున్న తిప్పలాదీశ్వర ముదైయ మహాదేవుని లింగరూపమున్నది. ఈ గర్భాలయము (4.2మీ × 4.3మీ) అంతరాళమును (10.1మీ × 8.4మీ) ముఖమండపమును కల్గి ఉత్తరమున దేవీమందిరముతో కూడి వున్నది. (చి. పి. నెం. 17,18,5,7).

గర్భాలయములోని లింగము సమచతురస్రాకారపు పానవట్టముపై నున్నది. గర్భాలయోపరిభాగము అష్టకోణాకృతిలో నున్నది దీని విమానము ఏకతల వేసర విమానశైలిలో నేర్పడినది గర్భాకారపు ప్రతిమానికేతనములలో దక్షిణమున దక్షిణామూర్తి, ఉత్తరమున బ్రహ్మ, పశ్చిమమున విష్ణుని విగ్రహములున్నవి. (చిత్ర 15, 16 17) అంతరాళములో ప్రతిమానికేతనములు లేవు. ముఖమండపములో (జి. పి. నెం.5) నాల్గువరుసలలో నాల్గేసి స్తంభములును, వాటికెదురుగా గోడలో అర్ధస్తంభములును నిర్మింపబడినవి. ముఖ్యాలయమును చుట్టివచ్చు ప్రదక్షిణాపథము, స్తంభములున్న వరండాగా రూపొందినది. మొత్తము పది స్తంభములున్నవి. వానిలో దక్షిణోత్తరములలో మూడేసి, పశ్చిమములో నాల్గు స్తంభములు నెలకొనినవి. ఈ ప్రదక్షిణా పథమునకును, గర్భాలయాంతరాళములకును, పైనగల కప్పులో నున్నవి వెలుతురు మార్గమున్నది. ప్రదక్షిణా పథములో గణపతి (చిత్ర.13), ఒంటరిగానున్న కుమారస్వామి (చిత్ర. 14.) దేవీ ద్వయ సహితుడైన కుమారస్వామి (చిత్ర, 19,). సప్తమాతృకా ఫలకము (చిత్ర.20) పడమటి గోడనానుకొని యున్నవి. ముఖమండప మధ్యభాగమున, లింగమునకెదురుగా నంది విగ్రహమున్నది. దీని వెనుక (చిత్ర. 18) తూరుపుగోడలో జలమార్గ గవాక్షమున్నది. (జి. పి. నెం. 3) ముఖమండపద్వారము (1.90 మీ × 2.6 మీ) సాదాగా పుష్పపత్రాదిక శిల్పముతో నున్నది.

దేవీ మందిరము ఈ ఆవరణములోనే ఉత్తరదిక్కున దక్షిణాముఖముగా నెలకొని వెనుక తట్టున రెండవ ఆవరణములోనికి వ్యాపించినది ఇది పల్లముగానున్న పైకప్పుతో నెలకొన్న చిన్నమందిరము. దీనిలో వరాళేశ్వరుని దేవి కామాక్షివిగ్రహమున్నది. ఈ మందిరోపరిభాగము సాల శిఖరాకృతిలో నిర్మింపబడినది (చిత్ర. 4, 11).

## రెండవ ఆవరణము : (జి. పి. నెం. 15)

ఆలయములోనికి, ఈ ఆవరణములోనికి గల ప్రవేశ ద్వారము తూర్పువైపునున్నది. (చిత్ర, 1.) ఈ రెండవ ప్రాకారము ఈ మధ్యనే నూతనముగా నిర్మించినది. ప్రవేశము

మీద నేవిధమైన నిర్మాణము లేదు, ద్వారముపై శిల్పములుకూడా లేవు. ఈ ఆవరణ-ములో నందిమండపమొకటియున్నది. (చి. ప. నెం. 2) ఈ మండపము చోళశైలిగల వాల్లుస్తంభము పైన ఏకతల వేసర విమానముతో (చిత్రి) క్రొత్తగా నిర్మింపబడినది. (చిత్ర. 8) మండపములోనున్న నంది విగ్రహము మొదటి ఆవరణపు తూర్పుగోడలో నున్న జాలగవాక్షము గుండా లింగమును చూచుచున్నట్లు నిలుపబడినది.

ఈ నిర్మాణము గూర్చి కాలాదులు తెలుసుకొనదగిన శాసనాధారము లేకున్నను, ఇతరత్రాగల శాసనములను బట్టి ఇది 11వ శతాబ్దారంభమున బహుశా రాజ రాజ ప్రథముని కాలముననో అంతకు కొంచెము ముందుగనో నిర్మింపబడినట్లెంచ వచ్చును. ఎట్లైయినను ఈ నిర్మాణము రాజ రాజ ప్రథముని తర్వాత కాలములో జరిగినది కాదని చెప్పవచ్చును.

## భాగము : 2

ఈ భాగములో ఆలయములోని వేర్వేరు భాగముల శిల్ప వాస్తు నిర్మాణ విశేషములు వివరింపబడినవి. ఆలయము చోళకాలీన ఆలయ శిల్పమునకు చెందినది. మీద చెప్పిన ఆలయ ప్రాకారములు రెండింటిలోను ముఖ్యాలయమును, దేవీమందిరమును అను కలియున్న ప్రాకారము ప్రాచీనమైనది.

## మొదటి ఆవరణము,

పరాశరేశ్వరాలయము గర్భాలయ, అంతరాళ, ముఖమండపములతో కూడిన దీర్ఘచతురస్రాకారముగా ఒకే వరుసలో నిర్మింపబడినది. గర్భాలయమును, అంతరాళమును ఒకే అధిష్ఠానముపై నున్నవి. ఈ అధిష్ఠానము [illegible] పట్టము, త్రిపట్టకుముదశ్రేణి, కంఠమైన గళము వ్యాళిపంక్తులతో విభాగించిన చతురస్ర ఖండములు గళపట్టికల అలంకరణములతో కూడినది (చిత్ర[illegible])

ఈ దర్పద్వార కుడ్యభాగము పూర్ణప్రక్కల అర్ధస్తంభములతో అలంకరింపబడినది. వాటిపై చోళశైలి తత్త్వ గొర్ధియాలు, దేవకోష్ఠములు లేవు. దేవకోష్ఠము సాధారణముగా రెండు రకములుగా నుపయోగపడుచుండును. ఒకటి అంతర్కృతిన్యాసముల, శిల్పాలంకరణ విశేషములు కూర్చి బయటి వాస్తురూపమునకు శోభ చేకూర్చును. రెండు, ఇవి పరివార దేవతల ప్రతిమలుంచుటకు వీలు కల్పించును1. చోళులు క్రమ ముందటి పల్లవుల శిల్పపద్ధతులను స్వీకరించుటయేగాక, వాటిని మరింతగా వికసింపజేసిరి చోళ నిర్మితములైన ఆలయము లన్నింటిలోను ఈ దేవకోసములు (ప్రతిమా నికేతనములు) విధిగా నిర్మింపబడియుండును. ఈ విషయము ఆరంభిక, మధ్య, అంతిమ కాలములకు చెందిన ద్రావిడదేశములోని అన్ని చోళాలయములలోను గోచరించును. ఈ కోసములకు పీఠము, వంటికలు వాటిపై చిత్ర లేదా మకరతోరణము, దానికి మాసిన శిరముతో కీర్తిముఖము నుండును. కోసములో దేవ దేవతల విగ్రహములుండును. ద్రావిడదేశపులోని ఆలయ కుడ్యములపై ఈ తోరణ శిల్పములు విశేషముగా రూపించును2. పరాశరేశ్వరాలయము కూడా శిల్పపద్ధతినే అనుసరించినది. ఆలయములోని కేతనములన్నియు మకర తోరణాలంకృతములై చతురస్ర శిఖరోపేతములైన స్తంభికలు, కలశములు, పద్మశిల్పము చతురస్ర ఫలకములు కలిగియున్నవి (చిత్ర. 7) అంతరాళములో కేవలము అర్ధస్తంభములు మాత్రమున్నవి. కోష్ఠనికేతనములు లేవు.

ఈ ప్రకోష్ఠభాగముతరువాత ధూర్తమాల వర్తింపబడును. సాధారణముగా నిది కుడ్యవామన విగ్రహములతో నిండి చోళశిల్పమునకొక ప్రత్యేకత చేకూర్చుచుండును. ఇవి అలంకరణార్థము అలంకారపంక్తికి క్రిందిభాగమున శ్రేణిగా నేర్పడును3. వీటన్నింటిలోను భారవాహకులు చిత్రింపబడుదురు. కాళ్ళచేతులతో శిల్పి చిత్రములు ఆధ్యాత్మిక శిక్షణముల కమనీయమైన విగ్రహములనేకములుగా నేర్పరచినారు ఉపపీఠఫలకములపై నేర్పరుపబడినవి4. ఈ కుడ్యవామన విగ్రహములు విభిన్నగా నున్న శిల్పమూర్తుల పాదపీఠములపై క్రీడా ముద్రలలో రూపింపబడినవి5. ఈ విగ్రహములు పొట్టికాళ్ళు పొట్టను కలిగిన పొట్టతో అర్ధనగ్నముగా కనిపించును. ఉపరిభాగము నలంకృతమొనర్చుటకు వ్యాళావళి కూర్చబడుచుండును. గర్భాలయమునకు ఉత్తరపు దిశలో

మున్న పట్టికతో సరియైన ఎత్తున సాదాగా నేర్పరిచిన ప్రణాళికా మూలం నిరూపించుచున్నది ద్వారబంధములు, అంతరాళమున గాని, గర్భాలయమునగాని ప్రత్యేక శిల్పశోభితములు కాకున్నను అతి శిష్టములుగా చెక్కబడినవి.

## విమానము :

గర్భాలయోపరిభాగమున నున్న విమానము చతురస్రమగు ఏకతల వేసర శైలి విమానము. ఇది తలము వరకు అష్టకోణాకృతి కలిగి నాల్గుకోణములలోను నంది విగ్రహములతో ఒప్పుచున్నది. ఈ పైనగల వర్తులాకారపు గ్రీవాభాగముపై గోళాకృతి నున్నగుమ్మటపు శిఖరమున్నది. దీని నలువంకలా కీర్తిముఖము నిర్మింపబడినది, దానిలో కీర్తి మకుటము లున్నవి. శిరోపరిభాగమున పద్మము దానిపైన కలశము శోభిల్లుచున్నది. ఈ విమానము ఇటుకలతోను సున్నముతోను నిర్మింపబడినను (చిత్ర. 12) దీనికిమధ్యనే జీర్ణోద్ధరణము గావింపబడినది.

## ముఖ మండపము :

ముఖమండపములోని స్తంభములన్ని విశిష్ట చోళ శిఖరములతో నొప్పారుచున్నవి ఈ స్తంభములు రెండురకములు. ఒకటి వర్తులాకృతి కల్గి, చోళశిఖరము, కోణ ప్రకోష్ఠములు గలది. రెండవది పీఠముక్తమైన చతురస్రఖండము, దీని ఉపరిభాగమున బహుభుజ యుక్తమైన చతురస్ర ఫలకములు రెండువరుసలుండి చోళశిఖరములతో కూడి యుండును. ఆలయములోని స్తంభములన్నియు చోళశిరోపేతములు, [illegible] శి.గా చెక్కబడినవి. అడుగున నిరువంకలా వ్యాపించియున్న పీఠము రూపింపబడెను.

యోగిమల్లవరములోని పరాశరేశ్వరాలయము బహుశా పదవశతాబ్దపు చివరి భాగమున నిర్మింపబడినది. ఇది వాస్తుపద్ధతిలో తొండమండలపు విన్యాసములను సమకరించినది. పదవశతాబ్దము నుండి ఈ ప్రాంతమున చోళమండల శిల్పపద్ధతులు ద్రావిడ విశేషములతో కూడి స్వీకరింపబడినవి. ఈ పద్ధతిలో విశిష్టమైనది అధిష్ఠానపదబంధము,

అట్లే నడుమ త్రికోణాకృతి శిల్పాలతో చిత్రించబడిన స్తంభముపైన ఏటవాలు చతురస్ర శిఖరము ఇవన్నియు దక్షిణదేశపు విశిష్టవిమాన శిల్పపద్ధతులు. వళపంకలా మూసిన ప్రదక్షిణాపథము, గర్భాలయమును చుట్టి వచ్చినట్లుండు నిర్మాణము, ఇది 11వ శతాబ్దము నుండి ప్రీతికరమై బహుళముగా నిర్మింపబడసాగినది. కడపలోను శిరప్రాంతమునను కూడా చోళుల ప్రభావము సాగిన చోట ఈ శిల్పపద్ధతులు గోచరించును[6].

## సందర్భ గ్రంథములు


1. P· Brown ; Indian Architecture (Budhist and Hindu *Periods* Bombay, 1956. Pls. Lix, I,L*X* I, 2.

2. S. R. Bala Subramanyam : Early Cholas Temples, *Pls*. 1,12,14 28, 32, 34, 42, and 51.

   S. R. Bala Subramanyam : Middle Chola Temples. Pls, 3, 4,7, 9, 10, 13, 15, 14, I9, 55 and 61.

3. S. R. Bala Subramanyam : Early Chola Temples. *Pls*. 12, 28, 51, 78 and 149.

4. Ibid , Pls. 33 and 53.

5. S, R. Bala Subramanyam : Middle Chola Temples. pl, 211.

6. B. Rajendra Prasad Art of South India-Andhra Pradesh, *P*. 181

# మూర్తిశిల్పము

ఈ అధ్యాయము మూర్తిశిల్ప కళావిశేషములు వివరించును. పరాశరేశ్వరాలయములో గర్భాలయము, అంతరాళ, ప్రదక్షిణాపథములలోనున్న దేవకోష్ఠములలో మూర్తిశిల్పములున్నవి.

## దక్షిణామూర్తి :

దక్షిణామూర్తి నానారూపములలో నిర్మింపబడుచుండును. అధ్యాసకయోగి రూపమున, వీణాహస్తుడుగా, జ్ఞానముద్రాన్వితుడుగా, వ్యాఖ్యాన మూర్తిగా వివిధరూపములలో నిర్మింపబడుచుండును. వీరినే వరుసగా యోగ, వీణాధార, జ్ఞాన, వ్యాఖ్యాన, దక్షిణామూర్తులుగా వర్ణింతురు. దేవాలయములలో వీరిలో చివరిదైన వ్యాఖ్యాన దక్షిణామూర్తి విగ్రహము తరచుగా కనిపించును.

శాస్త్రవ్యాఖ్యాతగా దక్షిణామూర్తి వివిక్త ప్రదేశమున ఏ హిమాలయములలోనో, వటవృక్షముక్రింద, వ్యాఘ్ర చర్మాసనమున పద్మాసనము ధరించి కూర్చొనినట్లు నిర్మింపబడును. అతడు పీఠాసనముపై నున్నట్లున్నచో కుడికాలు క్రిందికి సాచినట్లుండి అపస్మారపురుషుని శిరస్సుపై నుంచినట్లుగాని లేదా ఊరకనే సాచినట్లుగాని చూపబడును. దక్షిణామూర్తి చతుర్భుజుడుగాను, త్రినేత్రుడుగాను చిత్రించబడును. అతని దక్షిణాధోహస్తము జ్ఞానముద్ర లేదా సందర్శనముద్ర వహించిగాని, దండముద్రలో సాచినట్లుగాని యుండి ఎడమ మోణుకుపై మోపినట్లు రూపింపబడును. మీది కుడి చేతిలో అక్షమాలయు, ఎడమచేతిలో అగ్ని లేదా సర్పమును ధరించినట్లు చూపబడును.

ఇంకొక పద్ధతిలో అతని ఎడమచేతులలో నొకటి వరముద్రలోగాని, దండముద్ర భంగిమలోగాని నుంచబడును. ఒక చేతిలో పుస్తకమును, వేరొక చేతిలో అగ్ని, సర్పము, పద్మము లేదా నీలోత్పలము ధరించినట్లు రూపింపబడును. అతని శీర్ష భాగము జటాభారముగా, జటాబంధయుక్తముగా లేదా జటామకుటయుతముగా గాని చూపబడును. ఒకప్పుడీ జటలు పట్టబంధముచే కూర్పబడినట్లుండును. మూర్తి వ్యాఘ్ర చర్మాంబరుడుగా, శుక్ల యజ్ఞోపవీతధారిగా నిర్మింపబడును. చెవులకు శంఖ పత్రములు గాని కుండలములు గాని యుండును. దక్షిణామూర్తి విగ్రహము, శాస్త్రవ్యాఖ్యానపరులైన ఋషిగణముతో కూడియున్నట్లు కూడా నిర్మింపబడుచుండును. దేవకిన్నరాది గణము, లతనిని సేవించుచున్నట్లు చూపబడును1.

దేవాలయములలో దక్షిణామూర్తి విగ్రహము తరచుగా కేంద్రాలయపు దక్షిణ కుడ్యభాగమునవున్న ప్రతిమానికేతనములలో నిల్పబడుచుండును. యోగిమల్లవరములోని దేవాలయములో ఈ పద్ధతియే పాటింపబడినది, ఈ మూర్తి గర్భాలయపు దక్షిణభాగ-మున నున్న గోడలపైగల కోష్ఠములో నిలుపబడినది. (చిత్ర. 16) ఈ విగ్రహము వీరాసనములో నున్నట్లు చిత్రింపబడినది, కుడికాలు అపస్మార పురుషుని భుజముపై మోపినట్లున్నది, ఎడమకాలు కుడితొడపై వాలుకొని యున్నది. పైది కుడిచేతిలో అక్ష మాలయు, ఎడమచేతిలో కమండలము నున్నవి. క్రింది కుడిచేయి చిన్ముద్రతో శోభించు చున్నది. క్రింది ఎడమచేతిలో పుస్తకమున్నది. మూర్తి జటామకుట ధారిగా కల్పింపబడి నది. పార్శ్వగతములైన జడలు ప్రభామండలముగా రూపుగొల్పుచున్నవి. చెవులకు చక్ర కుండలములు, మెడలో మూడు గ్రైవేయకములు యజ్ఞోపవీతము, ఉదరబంధము-మున్నవి. అడుగుభాగమున ఇరువంకలా ఇద్దరు ఋషులున్నట్లు చూపబడినది

ఇట్టిమూర్తి శిల్ప శాస్త్రానుగుణముగా, ఆవర్ణనల ననుసరించి నిర్మింపబడినది.

## బ్రహ్మ :

... గాథలు బ్రహ్మను సృష్టికర్తగా వర్ణించును. ఈ వెనుక ప్రసిద్ధికి

వచ్చిన త్రిమూర్తులలో నొకడుగా బ్రహ్మ కడు ప్రసిద్ధుడు. ఇట్లితనికి మిగిలిన యిద్దరితో బాటు ప్రాముఖ్యమివ్వబడినది. ఇతని అవిర్భావమును గూర్చి వేర్వేరు కథలున్నవి. ఒకచోటనితడు మూలవిరాటపురుషునికి, మూలశక్తి మాయతో గల్గిన సంబంధమునకు ఫలితముగా జన్మించినట్లు చెప్పబడినని వేరొకచోట బ్రహ్మ శాక్తిలో తేలిన హిరణ్య గర్భాండమున జన్మించినట్లును ఆ కారణమున హిరణ్యగర్భుడని పిల్వబడుచున్నట్లు చెప్పబడినది అయినను సాధారణముగానితనిని శ్రీ మహావిష్ణువు నాభికమలము నుండి ఉద్భవించినట్లు చెప్పుదురు

గర్భాలయపు టుత్తర కుడ్యభాగమున శివకేశాలయములు రెంటింటిలోను బ్రహ్మ విగ్రహము నిర్మింపబడును. ఈ మూర్తికి నిత్య పూజ కూడా జరుగుచుండును. పరివార దేవతలలో ముఖ్యుడిగా శివ, కేశవాలయములలో మొదటి ప్రాకారముననే యితని విగ్రహము నిల్పబడును. రూపమండనము ననుసరించి ఇతనికి సామ్య ముద్రగల నాల్గు ముఖములుండును. అవి నాల్గువేదములకు, నాలుగు యుగములకు, నాలుగు వర్ణములకు ప్రతీకలు. అతని నాల్గు ముఖములు నాలుగు దిక్కులకుండును. అట్లా ఇతనికి నాల్గుచేతులుండును. ఈ విగ్రహము నిల్చినట్లు లేదా పద్మాసనము వేసి కూర్చొనినట్లు లేదా హంసవాహనముపై ఆసీనమైనట్లు కల్పింపబడును. శిల్పరత్నములో బ్రహ్మకు లంబకూర్చాననములు చెప్పబడినవి. ఇది చాపలేదా అట్టి కుశాసనము కావచ్చును దీనిపై నితడు యోగాసనము వహించి కూర్చొనినట్లు చూపబడును. నిల్చినట్లు చూపినచో పద్మపీఠముపై నున్నట్లు చూపబడును. ఇతని వర్ణము శుక్లపీతము, నేత్రములు రక్తపీతములై నారంగ వర్ణమున నుండును. తలపై జటామకుట ముండును మూర్తి అలం-కరణోపేతముగా నిర్మింపబడును. యజ్ఞోపవీతము, కటిమాత్రము, శుక్లవసనము, వక్షో-పరిభాగమున ఉపవీతమువలె ధరించిన మృగ చర్మము చూపబడును. చెవులకు సువర్ణ-మణి కుండలములుండును 2

చోళకాలీన శిల్పయుతమైన బ్రహ్మమూర్తి పరాశరేశ్వరాలయములో గర్భాలయపు టుత్తర కుడ్యమందున్నది (చిత్ర. 17) ఈ బ్రహ్మమూర్తి పద్మపీఠముపై సమభంగ ముద్రలో నిల్చినట్లుంచబడినది. మూర్తి మూడు ముఖములు, నాలుచేతులు కల్గియున్నది.

మీది కుడిచేతిలో అక్షమాలయు, మీది ఎడమచేతిలో కమండలమునున్నది. క్రింది కుడి చేయి అభయ ముద్రతోనున్నది. విగ్రహము మకర కుండల, జటామకుట, గ్రైవేయక, యజ్ఞోపవీత, సింహలలాట కమరబంధ, పూర్ణోరుక, బాహువలయ, పాదకలతములతో శోభించుచున్నది,

## విష్ణువు :

హిందూ త్రిమూర్తులలో విష్ణువు బహు ప్రసిద్ధుడు కేవలము అతనికే నిర్మించిన ఆలయములలోనేగాక శివాలయములలో కూడా విష్ణు విగ్రహములు స్థాపింపబడు చుండును, ఇతనిని గూర్చి పురాణేతిహాసములలో ననేక కథలు వర్ణింపబడినవి. ఈ కథలుకూడా విష్ణువును రూపింపజేసేడి. ముఖ్య జాణమూర్తులు రెండింటికివి ఆధారపై గోచరించును3.

ఇచ్చట గర్భాలయపు పశ్చిమకుడ్యమున గల దేవకోష్ఠములో విష్ణు విగ్రహము చిత్రింపబడినది. ఇది సమభంగమూర్తి. నాలుగు చేతులతోను, మీది కుడి ఎడమచేతులలో చక్రము, శంఖము ధరించి వట్లును, క్రింది కుడి ఎడమ చేతులలో అభయవరద ముద్రలున్నట్లును కల్పింపబడినది. మూర్తి ఎన్నో ఆభరణములతో కిరీటమకుట, కంఠాభరణ, యజ్ఞోపవీత, ఉదరబంధ, పూర్ణోరుక, కంకణ, పాదవలయములతో చిత్రింపబడినది. (చిత్ర. 15)

## గణపతి :

శివాలయముగాని, విష్ణు ఆలయముగాని, మరేయితర ఆలయముగాని, లోపలి ప్రాకారమున గణపతి విగ్రహమునకు గూడు కలిగియుండును.

గణపతి తనపేరు సార్థకమగునట్లు విఘ్నరాజై, విఘ్నములు కల్పించుటకు, నివారించుటకు కూడా సమర్థుడై పెద్దగణపతిగా పేర్కొనబడును. శివపురాణమునను_

రించి,గణపతి పార్వతీదేవికి ద్వారపాలకుడు మత్స్యపురాణములో గణపతి హస్తిముఖుడుగా వర్ణింపబడెను. శాస్త్రములలో ఇతనికెన్నో రూపములు చెప్పబడినవి. మూర్తిశిల్పములలో గణపతి, స్థానక, ఆసీన, నృత్త, యానక, దేవీసహిత గణపతిగా కనిపించుచుండును[4]

ఈ ఆలయములో, ప్రదక్షిణాపథపు నైఋతికోణమున గణపతి విగ్రహమున్నది. (చిత్ర. 13) మూర్తి పద్మపీఠముపై నున్నట్లు కల్పింపబడినది. కుడికాలు మడచినట్లుండి పీఠముపై నానుకొనియున్నది, ఎడమకాలు క్రిందికి సాచినట్లుండి, పొట్ట నానుకొనినట్లు చూపబడినది. మీద కుడి, ఎడమ చేతులలో పరశు, పాశములును, క్రింది ఎడమ చేతులలో, స్వదంత, మోదకములున్నవి. కిరీటమకుట, వివిధహార, కేయూర, విచిత్రార్ధోరుక, కంకణ, పాదకటకములతో మూర్తి శోభాయమానముగా మలచబడినది యజ్ఞోపవీతము ముత్యాలతో కూర్చినట్లున్నది. ఉదరబంధమందముగా కూర్చబడినది. శుండాగ్రభాగము మోదకము నంటుచున్నది.

## కుమారస్వామి :

కుమారస్వామి దక్షిణభారతమునగల విశిష్టదేవత. రామాయణము బాలకాండలో కుమారుడు లేక కార్తికేయుని జన్మవృత్తాంతము వర్ణింపబడినది. మహాభారత వనపర్వము నందు కూడా ఇతని జన్మకథ వివరింపబడినది. ఇతడు దేవసేనాధిపతి. వల్లి దేవసేన లితని దేవేరులు,

కుమార విగ్రహము పలువిధములుగా నిర్మింపబడుచుండును. ఇవి స్థానకాసీన మూర్తి భంగిమలు, ఇతరాయుధములు కలిగినట్లు గాను, ఒకేముఖమున్నట్లు గాని నిర్మింపబడును, కొన్నిచోట్ల రెండు చేతులతోను, కొన్నిచోట్ల నాల్గు లేదా పన్నెండు చేతులతోను చిత్రించబడును. ఒకప్పుడీమూర్తి శక్తి (వేల్) సహితుడుగా మలచబడును. కొన్నిచోట్ల బాలుడుగా, నవోపనీతుడుగా చూపబడును. మరికొన్నిచోట్ల సుందర యువ మూర్తిగా కల్పించును. ఒకప్పుడు మయూర వాహనముపై పద్మాసనమున నుండును. కూర్చునియున్నట్లు నిర్మించినచో ఈ మూర్తికి నాల్గుచేతులుండవలెనని,మయూరధిష్టితుడై

నపుడు ఆరు ఎనిమిది లేదా పన్నెండు చేతులుండవలెనని చెప్పబడినది. ధ్రువ బేరమునకు ఆసీన భంగిమయు, భోగబేరమునకు స్థానిక భంగిమయు విధేయముగా చూపుదురు. ధ్యాన బేరమును వాహనముపై కల్పింతురు. రెండు చేతులు గల విగ్రహము సాత్వికమనియు నాల్గు చేతులు కలది రాజసికమనియు, అంతకెక్కువ చేతులున్నది. తామసికమనియు చెప్పుదురు.

ఈ ఆలయములో కుమార విగ్రహములు రెండున్నవి. ఇవి ఆసీన మూర్తులు. ఒకటి దేవీ సహితము, వేరొకటి ఏకైకమూర్తి. ఈ మూర్తులన్నియు ఆలయపు ప్రదక్షిణా పథమున పశ్చిమభాగ మందున్నవి. (చిత్ర 14, 18.) రెండుమూర్తులును పీఠాసనములో మయూరాధిష్ఠితములై యున్నవి. విగ్రహము ఎడమ కాలును మడచి వాహనము వాను కొని నట్లును, కుడికాలు క్రిందికి సాచినట్లును నిర్మింపబడినది

## దేవీరహితుడైన కుమారమూర్తి : (చిత్ర. 14)

ఈ మూర్తి ఆరు ముఖములు కలిగినది. ముందు వెనుకలకు మూడేసి ముఖములు మలచబడినవి. చేతులు పన్నెండుండి, మీది కుడిచేతులలో వజ్ర, బాణ, ఖడ్గ చక్రములతో బాటు వేరొక ఆయుధమేదో ఉండగా, మీది ఎడమచేతులలో త్రిశూల, ధనుః, శక్తి, కుక్కుట, పాశాయుధములున్నవి. మూర్తి చక్రకుండల గ్రైవేయక, చెన్నవీర, ఉదరబంధ, మౌక్తిక కటిసూత్రములతో అలంకరింపబడినట్లు చెక్కబడినది. మయూర వాహనము తనముక్కున నొక సర్పమును గ్రహించినట్లు చూపబడినది. ఈ శిల్పము సుందరమైన సింహలలాటతోరణముతో నున్నది. ఈ తోరణము మణిహార శోభితమై యొప్పుచున్నది.

## దేవీసహిత కుమారమూర్తి :

వాయువ్య కోణమునందు యిదే ప్రదక్షిణాపథములో అత్యంత సుందరమైన

దేవీ సహిత కుమారమూర్తి ప్రతిష్ఠింపబడినది (చిత్ర, 19). దేవీ మూర్తులను విడిచి-నచో మిగిలిన విషయములలో యీ మూర్తి, పైన వర్ణించిన కుమారమూర్తినే పోలి-యున్నది.

ఇచ్చట కుమారుని ఇరు పార్శ్వములందును భార్యలున్నారు. వీరిలో కుడిప్రక్క-నున్నది మహావల్లిమూర్తి. ఇది స్థానక ముద్రలో కుడికాలు నేలపై ధృఢముగా మోపి, ఎడమకాలు కొంచెము వంచి నిల్చినట్లున్నది. ఎడమచేతనొక కమలము ధరించి, కుడి చేయి క్రిందికి సాచినట్లు మలచబడినది. ఎడమప్రక్కనున్న మూర్తి దేవసేనది. ఇదికూడా నిల్చినట్లున్నది. ఎడమకాలు నేలపై ధృఢముగా నిల్పి కుడికాలుకొంచెము వంచినట్లు-న్నది. ఈ మూర్తి కుడిచేతిలో నీలోత్పలము ధరించి, ఎడమచేతిని లోలహస్తముద్రలో సాచినట్లున్నది. ఈ శిల్పము కుమారతంత్రములో చెప్పిన దానికనుగుణముగానున్నది.

## సప్తమాతృకలు :

సప్తమాతృకల పుట్టుపూర్వోత్తరములు బహువిధములుగా వినిపించును. వరహా పురాణములో చెప్పినదానిని బట్టి వీరు శివుడు అంధకాసురునితో పోరాడినపుడు వీరుద-యించిరి. ఆరక్కసుని రక్తబిందువులు భూమిపై పడినతోడనే ఆతనికంటే భీకర-మైన రక్కసులుదయించుచుండిరి. అట్లు పుట్టిన వేలాది అంధకాసురులను శివుడు త్రిశూలముతో పొడిచినపుడెల్ల తిరిగి వేలాది రక్కసులు పుట్టుచుండిరి. విష్ణువు తన చక్రాయుధముచే క్రొత్తగా పుట్టినవారిని సంహరించుచుండెను. భూమిపై పడిన రక్త బిందువులను నాకివేయుటకై శివుడు తననోటి నుండి అగ్నిజ్వాలను పూసెను. అజ్వాలయే యోగీశ్వరి అనబడినది. ఇంద్రాది దేవతలుకూడా తమ తమ శక్తులను పంపి ఆ సుర రక్తమును గ్రహింపజేసిరి. బ్రహ్మాణి, మహేశ్వరి, కుమారి, వైష్ణవి, వరాహి, ఇంద్రాణి చాముండ అను పేర ఆయాదేవతల శక్తులుదయించి వారి వారి దేవతలైన బ్రహ్మ, మహేశ, కుమార, విష్ణు, వరాహ, దేవేంద్ర, యముల ఆయుధములు ధరించి వారి అలంకరణములు, ధ్వజములుపూని వచ్చిరి. ఇట్లు వచ్చిన, వారే యీ సప్త మాతృకలు

వరాహపురాణములో వీరిని ఎనమండగురుగా వర్ణించుచూ యోగీశ్వరిని కలిపి చెప్పబడినది. కాని తదితర పురాణములలో వీరు ఏడుగురుగానే పేర్కొనబడిరి.

ఈ సప్తమాతృకలు అంధకాసురుని రక్తబిందువులను హరించుటతో అతని అసురమాయలన్నీ నశించిపోయినవి. శివుడాతని సంహరించెను, కాని ఆ కరుణామయుడతనికి మోక్షమిచ్చెను.

సుప్రభేదగామములో వీరు విక్రీతపదార్థము బ్రహ్మచే సృష్టింపబడినట్లు చెప్పబడినది. అగమముల ననుసరించి వీరిరూపములు ఆయాపురుషదైవముల పోలిక నుండును. అనగా బ్రహ్మి బ్రహ్మవలె, మహేశ్వరి మహేశ్వరునివలె, వైష్ణవి విష్ణువవలె నుండును. వరాహి క్రోధముఖియై పొట్టిగానుండి హలాయుధము ధరించును. ఇంద్రాణి ఇంద్రుని వలెనుండును. కాని చాముండి భయంకరాకృతి కలిగి, నల్లగా జుట్టువిరయ బోసుకొని, నాల్గుచేతులు వహించి త్రిశూల, కపాలములు ధరించి నట్లుండును. అందరూ మాతృకలును వరదాభయముద్రాంకితులైయుండి, వారి వారి పురుషదేవతల ఆయుధములు ధరించి పద్మాసనాసీనులైనట్లు రూపింపబడుదురు.

ప్రదక్షిణా పథమునందు పడమటి భాగమున నొకే శిలాఫలకమున ఈ మూర్తులు ఈ ఆలయమునందు నిర్మింపబడినవి.(చిత్ర. 20.) అందరును పీఠాసీనులైనట్లు కల్పింపబడిరి. ఎడమకాలు క్రిందకు సాచి కుడికాలు మడిచి పీఠముపై మంచినట్లు మలచబడిరి. వీరి ఊర్ధ్వహస్తములలో ఆయుధములుండగా అధోహస్తములు ఒకటి కొకటి చేర్చిపట్టి నట్లున్నవి. వీరు కిరీటహార, కుండల, పూర్ణోరుక పాదవలయములు ధరించినట్లు చెక్కబడిరి. ఈ శిలాఫలకముపై నూనె ఎక్కువగా పూసినందున వీరిరూపములంత స్ఫుటముగా కనబడక పోవుటచే వివరములు తెలియకున్నవి.

# సందర్భ గ్రంథములు


1. T. A. Gopinath Rac, Elements of Hindu Iconography. (Second edition, 1971), Vol. II, Part I, pp 273-291.
2. T. A. Gopinath Rao, Op Cit. Vol. II, Part-II, pp 501-512
3. T. A. Gopinath Rao, Op. Cit Vol. I, Part-I, pp. 73–115.
4. T. A. Gopinath Rao, Op. Cit. Vol. I, *Part-I.* pp. 35-67.
5. T. A. Gopinath Rao, Op. Cit. Vol. II, *Part-II* pp. 415-451
6. T. A. Gopinath Rao, Op. Cit. Vol I, *Part-II*, pp, 379-383

# ఉపసంహారము

పరాశరేశ్వరుడు వెలయుటచే నొకప్పుడు పరాశరేశ్వరమని పిలువబడిన యోగిమల్లవర గ్రామము ప్రసిద్ధవైష్ణవక్షేత్రములైన తిరుపతి–తిరుచానూరులకు సమీపముననున్నది. ఇవి వైష్ణవక్షేత్రములైనను శతసహస్రముగలవనుటకు వీటితోబాటుగానున్న కపిలేశ్వర పరాశరేశ్వరాది శివాలయములే సాక్ష్యము. పరాశరేశ్వరాలయమున్న గ్రామము పరాశరేశ్వరము. ఇక్కడనున్న యోగివిగ్రహమును పాశుపతార్థము కోసం తపస్సు చేయుచున్న అర్జునివి మూర్తిగా చెప్పుదురు. అస్త్ర ప్రధానమునకు ముందు అతనికి మల్లవేషమున వచ్చిన శివునితో జరిగిన పోరాటమును బట్టి, ఈ చోటు యోగిమల్లవరమని పేరు పొందినట్లు చెప్పుదురు. స్థానిక గాథలనను సరించి పరాశరేశ్వరదేవుని పేరిటనే యీ గ్రామము పరాశరేశ్వరమను పేరొందినది. బహుశా ఈ పరాశరేశ్వరగాథ చోళకాలానంతరము కల్పితము కావచ్చును. ఏది యెట్లున్నను ఈ దేవాలయమును గూర్చిన పూర్వగాథలు పైన వర్ణించినట్లు ఇంకనూ నిల్చియున్నది.

వాస్తుశిల్ప సాక్ష్యాధారములనను సరించి చూచినచో ఈ దేవాలయమునకు చోళరాజుల సహాయ ప్రాపకము లందినట్లు తెలియును. ఇచ్చట శాసనములలో అతి ప్రాచీనమైనది. చోళరాజరాజ ప్రథముని 23వ రాజ్యవర్షమునకు (క్రీ॥శ 1008–9) చెందిది, అప్పటికే అనగా 11 వ శతాబ్దారంభ కాలము నాటికే యీ ఆలయము వెలసియున్నట్లు స్పష్టపడుచున్నది. విచిత్రముగా ఆలయములో 11 శాసనములు మాత్రమే లభించుచున్నవి. అన్నింటి కంటే ఆఖరున వెలసిన శాసనము చోళరాజరాజ తృతీయుని 14 వ రాజ్యవర్షమునకు చెందినది. ఇవి చోళకాలమున నీ ఆలయమునకున్న ప్రసిద్ధిని తెలుపుచున్నది అయినను వాస్తువిశేషములతో బాటు రెండు విశిష్ట శాసనములు మిక్కిలిముఖ్యమైనవి.

యోగిమల్లవరపు శాసనములలో అన్నింటి కన్నా ప్రాచీనమైనది పరాశరేశ్వరాలయమునకు రాజ రాజ చోళప్రథముని సేనాని యొకడిచ్చిన సువర్ణదానమును గూర్చి తెలుపుచున్నది. దానమిచ్చిన బంగారము దన్మకట్టలైక్కల్ చే తూచబడినట్లు చెప్పబడినది.

కొన్ని శాసనములను బట్టి చోళరాజుల కాలమున పియోగిపల్లవరము తిరువానూరులో భాగమై యుండినట్లున్నది. ఇది తిరువానూరుమ తిరుప్పుగనూరుగా పేర్కొనుచున్నది. ఈ ఆలయపులోకప్రీతి, ప్రసిద్ధి అను విషయములు వేరొక శాసనములో దీనికిచ్చిన 128 గోవులను గూర్చి చెప్పిన దాని వలన స్పష్టమగుచున్నది. ఇవి ఆలయములో నాలుగు నిత్య దీపములుంచి తిరుప్పుగనూరు తిప్పళాదీశ్వరము డైయన్ మహాదేవుని సేవకై అర్పింపబడినది. మరియొక శాసనము ఆలయ కార్యకర్తలైన దేవ కన్మగల్ అని వారిని గూర్చిచెప్పుచున్నది. ఒక శాసనము రాజ రాజ తృతీయుని 8వ రాజ్యవర్షమునకు (క్రీ. శ 1224-25) చెందినది. ఇంతనూ విశిష్టమైనది, ఇందులో ఒకప్పుడెప్పుడో దేవాలయమునకీయబడిన భోగవస్తుసముదాయమును శాశ్వతమైన దాన మిచ్చి కట్టడి చేసెను. ఇది రాజరాజ ప్రథముని 23వ రాజ్యవర్షమున (క్రీ. శ. 1008-09), 80వ దినమున జరిగిన దాన వ్యవహారము కాని దాత అభీష్టమునకు తగినట్లుగా ఈ దాన నిర్వాహణము జరుగలేదు. రాజు దీనిని విచారించి అధికారులైన సభ వారిని మొదట గ్రహించిన 26¼ కలంజుల బంగారమును ఆలయకోశాగారమునకు చెల్లించవలసినదిగా ఆజ్ఞాపించెను. ఇట్టి శాసనము ఆ నాడు దేవాలయ వ్యవస్థలో రాజులెట్టి శ్రద్ధవహించెడి వారో తెలుపుచున్నది.

రాజరాజ తృతీయుని కాలపు శాసనమన్నిటి కన్నా వెనుక వెలసినది. ఇందులో దేవుని తిరుమాసి తిరునాళ్ళ ఉత్సవము జరిపించుటకుగాను, ద్రవ్యరూపమునను, వస్తురూపమునను వసూలగుచుండిన కొన్ని సుంకములు మాఫుచేసి యీయబడినవి.

శిల్పవాస్తువుల దృష్ట్యా యీ ఆలయము చోళరాజుల మధ్యకాలపు దేవాలయముల తీరులో వెలసినది. ఇది ఒకేసారి నిర్మింపబడినట్లున్నది. శాసనసాక్ష్యమిందుకు విరుద్ధముగాలేదు.

ఆలయమునకు రెండు ప్రాకారములున్నవి. మొదటిదానిలో గర్భాలయ, అంతరాళ, ముఖమండపములును, దేవీమందిరమున్నవి. గర్భాలయమున తిప్పలాదీశ్వర

---

* కలంజు 12 పణములకు సమానము. తులములో 1/8 వంతు.

ముడైయన్ మహాదేవుడని వ్యవహరింపబడిన పరాశరేశ్వరుని లింగమూర్తి యున్నది. గర్భాలయోపరిభాగమున అర్ధకోణాకృతి గల ఏకతల వేసర విమానము నిర్మింపబడినది గర్భాలయపు దేవకోష్ఠములలో దక్షిణమున దక్షిణామూర్తి. ఉత్తరమున బ్రహ్మ, పశ్చిమమున విష్ణు మూర్తులు ఆగమశాస్త్రానుగుణముగా నిల్పబడినవి. ముఖమంట-పము నలువంకలా మూయబడి, దక్షిణమున ప్రవేశద్వారము కల్గియున్నది. గర్భాలయమును చుట్టివచ్చు ప్రదక్షిణాపథమున్నది. ఈ ప్రదక్షిణా పథమునందు గణపతి, కుమారస్వామి, దేవీసహిత కుమారమూర్తి, సప్తమాతృకా ఫలకము నిల్పబడినవి. ముఖమంటపములో లింగమునకెదురుగా నందివిగ్రహమున్నది కామాక్షిదేవి మందిరము ఉత్తరదిశగా సాలశిఖరోపేతమై, ఎత్తుతక్కువగా నిర్మింపబడినది.

రెండవ ప్రాకారము నూతనముగా నిర్మింపబడినది. దీనిలో విశేషాలంకరణాదులేవియు లేవు. కాని ఏకతల వేసర విమాన సహితమైన చిన్న నందిమండపమొకటి నిల్చియున్నది. ఇది చోళశైలిలో నుండి, యటీవలనే జీర్ణోద్ధారమందినది.

పరాశరేశ్వరాలయములోని విగ్రహశిల్పములలో దక్షిణామూర్తి చక్కనిది. ఇది గర్భాలయపు దక్షిణ కుడ్యమున నున్నది, ఈ యోగమూర్తి వీరాసనముపై నుండి అపస్మారపురుషుని (అజ్ఞాన ప్రతీక) కాలితో అణచు చున్నట్లున్నది. దేవీ సహిత కుమారమూర్తి కుమారతంత్రములో వర్ణించినతీరులో నిర్మింప బడినది. విగ్రహములన్ని సుందరముగా మలచబడినవి.

పైన వర్ణించిన దానిని బట్టి, సంక్షిప్తముగా నైననూ ఈ ఆలయపు వాస్తు శిల్ప కళా విశేషములు తెలియుచున్నవి. ఒకప్పుడీఆలయము పెద్దగా నుండి, అనేక మండపములతో నుండినదేయో అనిపించును. కాలము మానవాలసత, అను వాటిమూలమున ఆలయములో కొంతభాగము శిథిలమైనదనిపించును. కేవలము 11 మాత్రమే శాసనము లభించుట కూడా విచిత్రమే. అనగా మరికొన్ని శాసనములు శాశ్వతముగా నష్టమైన దనిపించును. అయిననూ, ఉన్నంతలో ఈ దేవాలయము ప్రత్యేకముగా గణింపదగినది.

# శాసనముల తిధివారి పట్టి


| వ. సంఖ్య | రాజు | రాజ్యవర్ష సం॥ | తిధి (క్రీ.శ.) | దేని కొరకు | ఆధార గ్రంధము |
|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| 1. | రాజరాజ ప్రథముడు | 23వ | క్రీ శ. 1008 | పరాశరేశ్వరాలయమునకు ఇచ్చిన సువర్ణదానము వర్ణింపబడినది. | S.I.I. Vol. X VIINo. 300 |
| 2. | వీరరాజేంద్ర | 7వ | క్రీ. శ. 1063_64 | ఈ రాజుచే కొన్ని అన్నదానములు ఇవ్వబడినట్లు వర్ణింపబడినది. | అదే, సంఖ్య 301 |
| 3. | కులోత్తుంగ ప్రథముడు | 24వ | క్రీ. శ. 1093_94 | ఆలయములో నాలుగు నిత్యదీపము లుంచుటకై 128 గోవులను దాన మిచ్చినట్లు వ్రాయబడినది. | అదే, సంఖ్య 293 |
| 4. | కులోత్తుంగ ప్రథముడు | 36వ | క్రీ. శ. 1105_06 | మున్నైపూండి అను శివపాదశేఖర నల్లూరు గ్రామమును దేవదాన గ్రామముగా రాజుచే దేవునికి ఇవ్వబడినది. | అదే, సంఖ్య 298 |

| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
|---|---|---|---|---|---|
| 5. | కులోత్తుంగ ప్రథముడు | 41వ | క్రీ. శ. 1110_11 | ఈ శాసనములో తిరుచ్చుగనూరుకు చెందిన తిప్పలాదీశ్వర ముడైయార్ దేవకార్యకర్తలు పంచవాణీసుర ముడైయార్ మహాదేవరకు కొంతభూమిని విక్రయించినట్లు తెలుపబడినది. | S. I. I. Vol. X VII, 92 |
| 3. | విక్రమచోళ | 15వ | క్రీ. శ. 1132-33 | తిప్పలాదీశ్వర ముడైయార్ దేవుని కైంకర్యములకు తిరుపీధి సేవకు కొంతభూమిని దానమిచ్చినట్లు వ్రాయబడినది. | అదే, సంఖ్య 295 |
| . | తృతీయకులోత్తుంగుడు | 3వ | క్రీ. శ. 1180_81 | తిప్పలాదీశర్వ ముడైయార్ మహాదేవరకు రెండు నిత్యదీపములుంచుటకై దేవదాన గ్రామమైన మున్నెపూండిని సర్వకర విముక్తము గావించినట్లు వ్రాయబడినది. ఇంకనూ దీనిలో వీరనరసింగ దేవునికి, ఉరట్టి కొడవరాయలతో జరిగిన పోరాటము పేర్కొనబడినది. | అదే, సంఖ్య 294 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 8. | మూడవరాజరాజు | 6వ | క్రీ. శ. 1221_22 | ఉడైయార్ కుమారుడైన పొక్కన్ లోదా పాండియ దరియార్ అను నతడు తన మేనల్లుడు నారాయణ పిళ్ళై యశోలాభమునకుగాను కడమై, అయం, పోర్కడమై, పడికావల్, వెట్టి సరికై, కోలావరి అను సుంకములను మాపు చేసి దానమిచ్చినట్లు వ్రాయబడినది. | |
| 9. | మూడవరాజరాజు | 9వ | క్రీ. శ. 1224_25 | సాలుక్కి వీరనరశింగదేవ యాదవరాయలచే జరిగిన ఒక విచారణ గూర్చి పేర్కొనబడినది | అదే, సంఖ్య 299 |
| 10. | మూడవరాజరాజు | 9వ | క్రీ. శ. 1224_25 | తిప్పలాదీశ్వర ముడైయ నయనార్ దేవునికి వివిధ సేవల నిమిత్తము ఒసంగబడిన 20 1/4 కలంజుల బంగారము గూర్చి వ్రాయబడినది | అదే, సంఖ్య 297 |
| 11. | " | " | " | మున్నైపూండి గ్రామములో వసూలు చేయబడు చున్న ధాన్య, సుంకములు రెండునూ తిరుమాసి తిరునాళ్ళ తిరువీధి ఉత్సవము కొరకు పొక్కన్ అను పాండియదరియార్ వలన వీరనరసింగదేవ పిళ్ళైయార్ యశోలాభమునకై మాపుచేసినట్లు వ్రాయబడినది | అదే, సంఖ్య 296 |

# ఆలయ ప్లాను వివరణ

1. రెండవ ఆవరణ ప్రవేశదారి
2. నంది మండపము—రెండవ ఆవరణము
3. ప్రదక్షిణా పథమునకు, గర్భాలయాంతరాళములకు పైన వెలుతురు మార్గము
4. మొదటి ఆవరణ ప్రవేశ మార్గము
5. ముఖమండపము
6. నంది—ముఖమండపము
7. దేవి మందిరము
8. అంతరాళ ప్రవేశ మార్గము
9. ప్రదక్షిణా పథము
10. గణపతి—ప్రదక్షిణాపథము
11. సప్త మాతృకల ఫలకము—ప్రదక్షిణాపథము
12. శివలింగములు—ప్రదక్షిణాపథము
13. కుమార—ప్రదక్షిణాపథము
14. దేవీ సహిత కుమారమూర్తి—ప్రదక్షిణాపథము
15. రెండవ ప్రాకారపు గోడ
16. అంతరాళము—ప్రధాన ఆలయ మందిరము
17. గర్భగృహము (మూలవిరాట్టు)


5
12
12
13
14
9
9
9
15
8
6
5
3
2

# ఉపయుక్త గ్రంథసూచిక


## 1. శాసనగ్రంథాలు :

Annual Reports on Indian Epigraphy. Epigraphica Indica

South Indian Inscriptions

Tirumala Tirupati Devasthanam Epigraphical Report, Madras 1930.

Tirumala Tirupati Devasthanam Inscriptions, Vol. I

## 2. ఇతరగ్రంథాలు :

Agarwala, V, S. ... Evolution of Hindu, Temples and other Essays, Varanasi. 1965

Studies in India Art Varanasi: 1965

Balasubramanyam: S. R, ... Early Chola Temples Parantaka I to Rajaraja I (A. E, 907-985),

New Delhi, 1975
Middle Chola
Temples

Benerjea, J. N. ... The Development of Hindu Icnography Calcutta, 1956

Brown, Percy ... Indian Architecture (Buddhist and Hindu), Bombay, 1971

Dubrevil ... Icnography of Southern India

Ganguly, O. C. ... Andhra Sculpture, Hyderabad 1973.

Indian Architecture, Bombay, 1954.

Gopinatha Rao, T. A. ... Elements of Hindu, Icnograph, 2 Vol., Varanasi, 1975,

Krishnaswami Aiyangar. S. . A History of Tirupati, Madras 1940.

Nilakanta Sastri, K. A. ... The Colas, Madras, 195.

Rajendra Prasad. B. ... Art of south India-Andhra Pradesh, P. 181.

Ramachandra Murthy S. S. ... A study of Telugu Place Names New Delhi, 1985.

Rama Rao. M. ... Select Andhra Temples, Hyderabad, 1970,

... Saivate Deities of Andhra Desa, Tirupati, 1960.

Ramesan, K. ... Chittoor District Gazetters, Kurnool, 1980.

Sampath, M. D. ... Chittoor Through the Ages, Delhi, 1980.


Sircar, D. C. ... Indian Epigraphical Glossary' Delhi, 1965,

Sivaramamurthi, C. ... The Chola Temples, New Delhi 1960.

... Indian Temple Sculptures, New Delhi, 1961.

Soundara Rajan, K. V. ... Architecture of Early Hindu Temples of Andhra Pradesh, Hyderabad, 1965

Viraraghavacharya, T. K. T ... History of Tirupat, Tirupati 1977




పరాశరేశ్వరాలయముయొక్క
సంక్షిప్త నమూనా




గర్భాకారపు ప్రతిమానికేతనములలో



గర్భాకారపు ప్రతిమానికేతనములలో



గర్భాలయ ప్రతిమా నికేతనములలో



దేవీసహిత కుమారమూర్తి

దక్షిణాభిముఖము